విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:31 | volume: 1 , Issue:31 | గురువారం 28 అగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## వెనిజులా సరిహద్దుల్లో
## అమెరికా సైన్యం మోహరింపు




వెనుజులా సరిహద్దుల్లో అమెరికా తన సైన్యాన్ని మోహరించింది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోదించడానికి 3 యుద్ధనౌకలు, 2 వేల మెరైన్‌లతో సహా 4 వేల మంది సైనికులు, ఒక అణు జలాంతర్గామి, నిఘా విమానాలు వెనుజులాకి సమీపంలోని కరేబియన్ సముద్రంలో సిద్ధంగా ఉన్నాయని అమెరికా బెదిరించింది.. దీనికి ప్రతిస్పందనగా వెనిజులా 45 లక్షల సభ్యులున్న జన రక్షక దళాన్ని (బొలివేరియన్ నేషనల్ మిలీషియా) పూర్తి స్థాయిలో సన్నద్ధం చేసింది.. ఈ చర్యను వెనుజులా అధ్యక్షుడు నికోలాస్ మాదురో ఖండించారు. ఇది అసంబద్ధమైన బెదిరింపుగా పేర్కొన్నారు. తమ అంతర్గత భద్రత రీత్యా జాతీయ ప్రతిఘటన దళాన్ని సిద్ధం చేస్తున్నామని తెలిపారు..అయితే మాదురోకు మాదక ద్రవ్యాలను అక్రమ రవాణా చేసే కార్టెల్ డి లాస్ సోల్స్‌తో సంబంధముందని అమెరికా ఆరోపించింది. ఈ నెల మొదటి వారంలో మదురోను పట్టిస్తే 5 మిలియన్ డాలర్లు (సుమారు 40 కోట్ల రూపాయలు) బహుమానాన్ని ఇస్తామని ప్రకటించింది."మత్తుమందు" ఆరోపణల్లో వాస్తవమెంత ? అమెరికా ఆరోపణలకు విశ్వసనీయమైన రుజువులు లేవని అంతర్జాతీయ డేటా సూచిస్తోంది. అమెరికా డేటా సంస్థ యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ ( యుఎన్ఒడిసి ) ప్రకారం ప్రపంచంలో మత్తుమందు ఉత్పత్తి , వ్యాపారం కొలంబియా, పెరూ, ఈక్వడార్ దేశాల్లో అధికం.. వెనిజులాలో మత్తుమందు ఉత్పత్తి కేంద్రాలు లేవు. కొలంబియన్ మత్తుమందులో కేవలం 5% మాత్రమే వెనిజులా ద్వారా రవాణా అవుతుందని యుఎన్ఒడిసి నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచంలో అత్యధికంగా మాదక ద్రవ్యాలను వినియోగించేది, డిమాండ్ చేసేదీ అమెరికానే. సరఫరా చేసేది మాత్రం దక్షిణ అమెరికాలోని దాని మిత్రదేశాలని వెనుజులా వర్గాలు విమర్శిస్తున్నాయి.

## ఈ నెల 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- ఈ నెల 30 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం...
- ఈ నెల 29న మంత్రివర్గ సమావేశం...
- ఈ సమావేశాల్లోనే ఉపసభాపతి ఎంపిక, కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర..్చ!

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 30 నుంచి జరిగే అవకాశం ఉంది. ఈ నెల 29న మంత్రివర్గ భేటీ నిర్వహించనున్నారు. ఆ తరువాత రోజు నుంచి శాసన సభ సమావేశాలు నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కు మొదటి రోజు సభలో సంతాపం ప్రకటించనున్నారు. ఈ సమావేశాల్లోనే ఉపసభాపతి ఎంపిక, కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై వేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను త్వరలో తెలంగాణ శాసన సభలో ప్రవేశపెడతామని ఆగస్టు 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆరోజు కేబినెట్ భేటి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, అసెంబ్లీలో చర్చించిన తరువాతే రిపోర్టుపై తుది నిర్ణయం ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శాసన సభలో చర్చ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోవాలని నిర్ణయిస్తామన్న సీఎం జస్టిస్ ఘోష్ కమిషన్ సూచనల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. అసెంబ్లీలో చర్చల సారాంశం ప్రకారం భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్న ఆయన జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికలోని సలహాలు, సూచనలను ప్రభుత్వం కచ్చితంగా పాటిస్తుందని కుండబద్దలుకొట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను శాసన సభలో పెట్టి చర్చించిన తరువాత చర్యలు మొదలుపెడతారా.! లేదంటే చర్యలు ప్రారంభించి దానికి సంబంధించి అసెంబ్లీలో చర్చిస్తారా.! అని ఆగస్టు 22న హైకోర్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు దాఖలు చేసిన పిటిషన్‌లపై విచారణలో ఇదే కీలకమని, దీనిపై ఈ స్పష్టత లేకుండా తామేమీ చెప్పజాలమని స్పష్టం చేసింది.




## గణపతి పూజలో సీఎం రేవంత్ దంపతులు
### రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని వేడుకోలు



వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గీత దంపతులు జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో ఆ విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు సీఎం దంపతులతో పాటు కుటుంబ సభ్యులందరికీ తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ పూజా కార్యక్రమంలో రేవంత్ రెడ్డి కూతురు నైమిషా రెడ్డి దంపతులు, సీఎంవో సిబ్బందితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుభీక్షంగా వర్ధిల్లాలని ఆ గణనాథుడిని ప్రార్థించినట్లుగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం
## తెలంగాణలో భారీ వర్షాలు




తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఒడిశా తీరాన్ని ఆనుకొని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని వెల్లడించింది. తుఫాను ప్రసరణ సముద్రమట్టానికి సగటున 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లేకొద్దీ నైరుతి వైపునకు వంగి ఉందని.. పశ్చిమ వాయువ్య దిశగా కదిలి రాబోయే రెండురోజుల్లో మరింత బలపడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. కొత్తగూడెం, హన్మకొండ, జనగాం, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నల్గొండ, పెద్దపల్లి, సూర్యాపేట, వరంగల్, భువనగిరి, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.కామారెడ్డి జిల్లాలో కుండపోత వర్షాలు..కామారెడ్డి జిల్లాలో కుండపోత వర్షాల ధాటికి జనజీవనం స్తంభించిపోయింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు, వంకలు పొంగిపొర్లుతుండంతోపాటు చాలా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.కురుస్తున్న అతి భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లా కేంద్రంలో నలుమూలల వరద నీరుపోటెత్తడంతో చాలా కాలనీలు జలమయమై జనాలు బిక్కుబిక్కుమంటూ ఇండ్లలోనే ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.కామారెడ్డి జిల్లా కేంద్రంలో వరద గంట గంటకు పెరుగుతోంది. భారీ వర్షం తగ్గు ముఖం పట్టకపోవడంతో వరద ప్రవాహం తీవ్రతరం అవుతుంది. కామారెడ్డి పట్టణ శివారు కాలనీలు జలవలయంలో చిక్కుకున్నాయి. హౌసింగ్ బోర్డ్ కాలనీ, జి ఆర్ కాలనీ ప్రాంతాల్లో వరద ప్రవాహం నదీ ప్రవాహాన్ని తలపిస్తోంది. భవనాలు మునిగిపోవడంతో అందులో నివాసితులు తమను కాపాడాలంటూ ఆర్తనాదాలు చేసుకుంటూ వీడియోలు తీసిపంపుతున్నారు.

మిగితా 7లో...

## కరీంనగర్ కలెక్టరేట్‌లో ఘనంగా వినాయకుని నవరాత్రి ఉత్సవాలు




కరీంనగర్ కలెక్టరేట్ లో నవరాత్రి ఉత్సవాలకు అధికారులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఏవో సుధాకర్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఖాళీ చరణ్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి బాధ్యతాయుతమైన పౌరుడిగా ఉండండి
### శతాబ్ది ఉత్సవాల్లో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల్లో, సర్సంఘ్‌చాలక్ డాక్టర్ మోహన్ భగవత్ కీలక ప్రసంగం చేశారు. దుఃఖం ఉన్న చోట మతంతో పనిలేదన్నారు.ఇతర మతాల గురించి చెడుగా మాట్లాడటం మతం కాదన్న మోహన్ భగవత్. ఆర్ఎస్ఎస్ లాగా ఎవరూ వ్యతిరేకతను ఎదుర్కోలేదని అన్నారు. ఆర్ఎస్ఎస్ గురించి నిజమైన, సరైన సమాచారాన్ని అందించడమే ఈ ఉపన్యాస శ్రేణి లక్ష్యమని ఆయన తెలిపారు. ఆర్ఎస్ఎస్‌లో ఎటువంటి ప్రోత్సాహం లేదని భగవత్ అన్నారు.ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల ప్రయాణంలో భాగంగా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు నిర్వహించిన సెమినార్‌లో ఆర్ఎస్ఎస్ చీఫ్ కీలక ప్రసంగం చేశారు.

మిగితా 7లో...

## ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి కోట్లలో దందా..




హైదరాబాద్ చుట్టూ ఉన్న ఖాళీ స్థలాలు అవి కూడా వయసుమళ్లిన యజమానులకు చెందిన స్థలాలను కబ్జా చేసి బేరం పెట్టడమే వీళ్ల పని.ఎనిమిది మంది భూ దొంగలను అరెస్టు చేశారు ఎస్ ఓ టి భువనగిరి బృందం, కీసర పోలీసులు.హైదరాబాద్ - యాదాద్రి భువనగిరి రూట్లో గట్ కేసర్ తదితర ప్రాంతాలలో ఖాళీ స్థలాలను టార్గెట్ చేశారు కేటుగాళ్లు. వీళ్లు ఖాళీ స్థలాలను గుర్తించి నకిలీ పత్రాలు సృష్టించి విక్రయించడానికి ప్రయత్నించారు. ఈ కేసులో 8 మందిని అరెస్టు చేసిన పోలీసులు మొత్తం రూ.5 కోట్లు విలువ చేసే స్థలాలను రక్షించారు పోలీసులు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితులను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. బీగుడెం అరవింద్ అలియాస్ తిల్లూ (ప్రధాన నిందితుడు), సంపంగి సురేష్ అలియాస్ పవన్, ఈగ హరిప్రసాద్, చెక్కల సోమనాథ్ అలియాస్ సోమయ్య, కొట్ల నాగేంద్ర ప్రసాద్ అలియాస్ రఘునాథ్ రెడ్డి, మిర్ మొహమ్మద్ హుస్సేన్ లను అరెస్టు చేశారు. మరో 13 మంది పరారీలో ఉన్నారు.నిందితుల నుంచి స్వాధీనం చేసిన వస్తువులులాప్‌టాప్, ప్రింటర్లు, స్కానర్, హార్డ్ డ్రైవ్, పెన్‌డ్రైవ్స్, నకిలీ ముద్రలు స్వాదీనం చేసుకున్నారు. నిందితులు రాంపల్లి, ఘట్‌కేసర్ పరిసర ప్రాంతాలలో ఖాళీ స్థలాలను గుర్తించి ఈ సి , పాత డాక్యుమెంట్స్ సేకరిస్తారు. నకిలీ డెత్ సర్టిఫికేట్లు, లీగల్ హెయిర్ సర్టిఫికేట్లు (వారసులు), సేల్ డీడ్లు తయారు చేసి మోసపూరితంగా అమ్మడానికి ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు.

## టిఎంసి ఎమ్మెల్యే అరెస్ట్..



-6 రోజుల రిమాండ్....

కోల్‌కతా: స్కూల్ జాబ్స్ స్కామ్ కేసులో అరెస్టైన తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) ఎమ్మెల్యే జిబన్ కృష్ణ సాహాకు మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కోర్టు షాకిచ్చింది. ఆయనకు ఆగస్టు 30 వరకు ఆరు రోజుల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) రిమాండ్ విధించింది. పశ్చిమ బెంగాల్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాలలో జరిగిన అవకతవకలపై దర్యాప్తులో భాగంగా ముర్షిదాబాద్‌లోని సాహా నివాసంలో గత బుధవారం ఈడీ విస్తృత సోదాలు జరిపి ఆయనను అరెస్టు చేసింది. అధికారుల వివరాల ప్రకారం.. ఇడి దాడుల సమయంలో సాహా గోడ దూకి తన నివాసం నుండి పారిపోవడానికి ప్రయత్నించాడు. తన మొబైల్ ఫోన్‌లను కూడా సమీపంలోని కాలువలోకి విసిరాడు. తరువాత అధికారులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. గోడ దూకి పారిపోయే ప్రయత్నంలో చెత్తకుప్పలో పడిపోయిన ఎమ్మెల్యేను ఇడి అధికారులు, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయి. కాగా, మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద సహకరించనందుకు బుర్వాన్ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యేను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. అతని నివాసంతో పాటు, అతని బంధువులు, సన్నిహితులకు సంబంధించిన ఆస్తులను కూడా ఈడీ సోదా చేసింది. 2023లో ఇదే కుంభకోణంలో సాహాను సిబిఐ అరెస్టు చేసింది. తర్వాత కొన్ని రోజులకు ఆయనను విడుదల చేసింది.

## సుజాతనగర్ కార్పొరేషన్ ఆఫీస్ ఎదురుగా రోడ్డు జలమయం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో కార్పొరేషన్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి వర్షపు నీటితో జలమయం అవ్వడంతో స్థానికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. చిన్న వర్షం కురిసినా భారీగా నీరు నిల్వ పోవడం వల్ల వాహనదారులు, పాదచారులు నిత్యజీవితంలో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ, “కార్పొరేషన్ ఆఫీస్ ఎదురుగానే ఇంత సమస్య ఉంటే మిగతా ప్రాంతాల పరిస్థితి ఎలా ఉంటుందో?” అని ప్రశ్నిస్తున్నారు. రోడ్డు మధ్య నిల్వైన మురికి నీటి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాగే దోమల పెరుగుదలకు దారి తీస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానికులు అధికారులు వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, రోడ్డు పునరుద్ధరణ లేకపోవడమే సమస్యకు కారణమని వారు చెబుతున్నారు. “ప్రతి సారి వర్షం పడితే ఇదే పరిస్థితి. సాధారణ ప్రజల సమస్యలపై ఏం చేస్తున్నారు ” అంటూ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## సింగభూపాలెం నిండుకుండలా చెరువు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 27 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర మండలంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షాలతో సుజాతనగర మండలంలోని సింగభూపాలెం చెరువు కట్టలు నిండుకుండలా మారాయి. పరిసర గ్రామాల నుంచి భారీగా వచ్చిన వరదనీరు చెరువులో చేరడంతో నీటి మట్టం గణనీయంగా పెరిగింది.గ్రామస్తులు చెబుతున్నట్లుగా, ఈ చెరువు దశాబ్దాలుగా సింగభూపాలెం ప్రజలకు పంటలకు, పశువులకు ముఖ్య ఆధారంగా ఉంది. ఇప్పుడు కురిసిన వర్షంతో చెరువు కట్టలు నిండిపోవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో, అధికంగా నీరు చేరితే పొరుగు గ్రామాలకు వరద ముప్పు తలెత్తే అవకాశం ఉందని కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానికులు చెబుతున్నట్లు చెరువు కట్టలను అధికారులు సమయానికి పరిశీలించి, అవసరమైతే వరదనీరు మళ్లించే ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. చెరువు నిండిపోవడంతో గ్రామానికి శోభ పెరిగిందని, పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు లభిస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మొత్తానికి, సింగభూపాలెం చెరువు నిండిపోవడం ప్రజల్లో ఆనందాన్ని నింపగా, వరద ముప్పు పై కొంత భయం కూడా కలుగుతోంది.

## అయ్యప్ప నగర్ కాలనీలో కొలువుదీరిన భారీ గణనాథుడు



**గజ్వేల్ ఆగస్టు 27 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని అయ్యప్ప నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో బుదవారం మొదటిరోజు వినాయక నవరాత్రి పూజలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అయ్యప్ప నగర్ కాలనీ అధ్యక్షుడు వీరారెడ్డి మాట్లాడుతూ గణపతిని పూజిస్తే అంతా మంచి జరుగుతుందని అయ్యప్ప కాలనీలో దాదాపు 25 సంవత్సరాల నుండి గణపతిని ఏర్పాటు చేస్తూ కాలనీవాసులు మమేకమై వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది అని ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో అయ్యప్ప నగర్ కాలనీ గౌరవాధ్యక్షులు కాళీ ప్రసాద్, గుజ్జేటి రామచంద్రం, మాంధాల తిరుపతిరెడ్డి, సీతారాం ,బండ్ల స్వామి, ఒగ్గు మల్లేశం, అంజిరెడ్డి, గోపాల్ రెడ్డి, నారాయణరెడ్డి, శివకుమార్ చారి, పెద్ది ప్రభాకర్ రెడ్డి, రాజులు, మల్లేశం, యాదవ్ రెడ్డి, జీవన్ రెడ్డి, తేజ, కిరణ్, వంశీ, సాయికిరణ్, సాయి రెడ్డి మణి , నితిన్ వర్ధన్, అయ్యప్ప నగర్ కాలనీ వాసులు, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## లంభోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాగం వారి కుటుంబ సభ్యులు



**శేరిలింగంపల్లి ఆగష్టు 27 ( వాన వార్త ప్రతినిధి)** శేరిలింగంపల్లి నల్లగండ్లలోని వర్టెక్స్ విల్లాస్ స్వగృహంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్ పర్సన్ శ్రీమతి రాగం సుజాత యాదవ్ వారి కుటుంబ సమేతంగా వినాయక చవితి పండుగను పురస్కరించుకుని వేద పండితులచే విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం, డివిజన్ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలు సుఖంగా ఉండాలని, రైతుల పంటలు సమృద్ధిగా పండాలని వినాయకుడిని కోరుకున్నట్లు చెప్పారు,ప్రతిఒక్కరూ దేవుడి పట్ల విశ్వాసం కలిగి, తోటి వారికి తమవంతు సహకారం అందించాలని కోరారు.

## మట్టి వినాయకులను పూజిస్తే ఎంతో శ్రేష్టం



**చేగుంట ఆగష్టు 27(మన వార్త ప్రతినిధి)** వినాయక చవితి రోజు మట్టి వినాయకుడిని పూజిస్తే ఎంతో శ్రేష్టమని ప్రముఖ సంఘ సేవకులు అయిత పురంజ్యోతి అన్నారు. వినాయక చవితి సందర్భంగా బుధవారం రోజున చేగుంట మండల కేంద్రంలోని భాగ్యశ్రీ ఫ్యాషన్ సెంటర్ వద్ద ప్రముఖ సంఘ సేవకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి సుమారు 100 మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడిని పూజించాలని తెలిపారు. ప్లాస్టర్ క్యారీస్ తో చేసిన వినాయకులను నిమజ్జనం చేయడం వల్ల చెరువులలో, కుంటల్లో నీరు కలిసి తమయి చేపలు చనిపోవడంతో పాటు మూగజీవాలకు కూడా హానికరంగా మారుతాయని అన్నారు. ప్లాస్టిక్ వాడడం వల్ల కూడా క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయని ప్లాస్టిక్లు కూడా దూరం చేయాలని కోరుతూ ఈ వినాయక చవితి అందరికీ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు కలిగించాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని ప్రతిష్టించి పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి తో పాటు లైన్స్ క్లబ్ సభ్యులు మనోహర్రావు, సొసైటీ డైరెక్టర్ రఘు రాములు, శ్రీనివాస్, తిరుపతి,కాంతారావు, నాయుడు, దివాకర్, సుధాకర్, రమణ, కార్తీక్, శార్వి చేతన్, రామలింగం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగమ శాస్త్రము ప్రకారం ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు :: ప్రభుత్వ విప్ ఆది శ్రీ నివాస్...




**వేములవాడ ఆగస్టు 27(మన వార్త ప్రతినిధి)** మహా మండపం పరిధిలోని ప్రధాన ఆలయ అభివృద్ధి పనులు ప్రాధాన్యతతో పూర్తి చేస్తాం ఆలయ పునర్నిర్మాణ సమయంలో నిరంతరాయంగా స్వామి వారికి కొనసాగనున్న కైంకర్య సేవలు రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ ను వివరిస్తూ నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆగమ శాస్త్ర ఆధారంగా ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ ఆలయ ప్రాంగణం ఓపెన్ స్లాబ్ హాల్ నందు రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ ను వివరిస్తూ నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, లతో కలిసి పాల్గొన్నారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్కిటెక్చర్ (వాస్తు శిల్పి) సూర్య నారాయణ మూర్తి వివరించారు.

## అనంతారం గౌడ సంఘ సభ్యులు బండి సంజయ్ కి వినతి పత్రం



**ఇల్లంతకుంట, ఆగస్టు 27 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలోని గౌడ సంఘ భవనం,ఎల్లమ్మ గుడికి వెళ్లే రహదారిపై వీధి దీపాల కోసం నిధులు కేటాయించాలంటూ గౌడ సంఘ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కరీంనగర్ లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.మండల బీజేపీ అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.స్పందించిన బండి సంజయ్,త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గౌడ సంఘ సభ్యులు మంత్రి బండి సంజయ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు వొల్లాల రవీందర్ గౌడ్,వొల్లాల వెంకటేష్ గౌడ్,బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయిలు గౌడ్,గౌడ సంఘ సభ్యులు వొల్లాల నరసయ్య,బండారి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో రాజన్న యూత్ ఆధ్వర్యంలో గణనాథునికి శోభాయమాన పూజలు..



**వేములవాడ , ఆగస్టు 27 (మన వార్త ప్రతినిధి)** వేములవాడలోని బద్దిపోచమ్మ ఏరియాలో గణేశ చతుర్థి సందర్భంగా, రాజన్న యూత్ ఆధ్వర్యంలో గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించగా, యూత్ సభ్యులతో పాటు స్థానిక దంపతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండపం అందంగా అలంకరించబడింది. ఈ కార్యక్రమం భక్తుల నిండిన ఉత్సాహంతోహొజరగడం విశేషం.

## ఆలేరు ప్రజలు సుఖశాంతులతో ఉండాలి



**–విఘ్నేశ్వరునికి పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 12వ వార్డులో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని ప్రధమ పూజలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా ప్రతి వినాయక నవరాత్రుల సందర్భంగా ప్రథమ పూజ రోజు ఇక్కడే పాల్గొంటున్నారని తెలిపారు. ఆలేరు ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని స్వామివారి దయతో ఆలేరు అభివృద్ధి ముందుకు సాగుతుందని అన్నారు. నవ రాత్రులు పిల్లలు పెద్దలు అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సంతోషంగా ఈ పండుగను చేసుకోవాలని అన్నారు. అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజల విఘ్నానాలు తొలగించవయ్యా గణపయ్య...



**–ప్రజలంతా సుఖసంతోషాలతో వుండాలని గణపయ్యకు ఘనమైన పూజలు చేసిన ప్రభుత్వ విప్..**

**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ప్రధాన కార్యాలయంలో వినాయక చవితి పండుగ సందర్భంగా గణనాధుడిని నెలకొల్పి.. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య వారి కుటుంబ సభ్యులతో కలసి ఘనాధులకు అధిపతి అయిన గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలేరు ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని స్వామివారి దయతో ఆలేరు అభివృద్ధి ముందుకు సాగులన్నారు. నవ రాత్రులు పిల్లలు పెద్దలు అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సంతోషంగా గణేష్ పండుగను చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మరోసారి బీర్ల ఆయిలయ్య ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శేరిలింగంపల్లిలో పర్యావరణ హితమైన మట్టి గణేశ విగ్రహాల పంపిణీ..



**శేరిలింగంపల్లి ఆగష్టు 27 ( వాన వార్త ప్రతినిధి )**గణేశ చతుర్థి సందర్భంగా శేరిలింగంపల్లిలో పర్యావరణ హితమైన మట్టి గణేశ విగ్రహాలను పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్వాహకులు రేవంత్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటిని, పర్యావరణాన్ని కాలుష్యం చేస్తాయి. అందుకే ఈసారి మేము పిల్లలకు మట్టి గణేశ విగ్రహాలను పంపిణీ చేశాం. మట్టి గణేశుడు సహజంగా నేలలో కలిసిపోతాడు, ఎటువంటి హానీ ఉండదు. పిల్లలు చిన్నప్పటి నుండే పర్యావరణాన్ని ప్రేమించే అలవాటు పెంచుకోవాలి” అని అన్నారు,వారు మరింతగా “ఈ చిన్న ప్రయత్నం సమాజంలో పెద్ద మార్పుకు దారితీస్తుంది. భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణం అందించడం మన బాధ్యత” అని పేర్కొన్నారు రేవంత్ ముధిరాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మరియు ఛైర్మన్ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన అధికారులు




**చిన్న శంకరంపేట ఆగష్టు 27 (మన వార్త ప్రతినిధి)**
చిన్న శంకరంపేట మండలంలో గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలు గ్రామాల్లో రోడ్లన్నీ జలమయమయ్యాయి, టి మా దాపూర్ గ్రామంలోని లోతట్టు ప్రాంతంలో ఉన్న ప్రజలందరినీ స్థానిక ఎంపీడీవో దామోదర్ ఆధ్వర్యంలో సురక్షిత ప్రాంతమైన గ్రామపంచాయతీ కార్యాలయనికి తరలించి వారికి అన్ని సదుపాయాలు సమకూర్చారు, మెదక్ నుండి గజగట్లపల్లి వచ్చే రోడ్డులో మాందాపూర్ శివారులో ఉన్న బ్రిడ్జ్ పై నుండి ఉధృతంగా వరదనీరు రావడంతో రాకపోకలు నిలిచిపోయాయి, మండలంలోని సూరారం చందంపేట గ్రామాల మధ్య ఉన్న రోడ్డు పూర్తిగా జలమయం కావడంతో గిరిజన తండా ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు, నిత్యావసర సరుకుల కోసం నాన్న ఇబ్బందులు పడ్డారు, మండలంలోని పలు గ్రామాలలోని చెరువులు కుంటలు నిండి నిండుకుండల తయారై పొంగిపొర్లుతున్నాయి వర్షాలు పడుతున్న సమయంలో ఎవరు కూడా బయటకు రాకూడదని, అత్యవసర సమయంలోనే బయటకు రావాలని, వృద్దులు చిన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలని, అధికారులు తెలిపారు, విద్యుత్ స్తంభాల వద్ద ఎవరు కూడా ఉండకూడదని ఏదైనా విద్యుత్ సమస్య వస్తే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి మరమ్మతులు చేయించుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు సూచించారు, యువజన కాంగ్రెస్ నాయకులు రాజ్ కుమార్ గౌడ్ కాంట్రాక్టర్ తో మాట్లాడి సూరారం చందంపేట మధ్యలో ఉన్న బ్రిడ్జి పనులు త్వరగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు, మండల కేంద్రం నుండి ధర్పల్లి వెళ్లే రహదారిలో నూతనంగా బ్రిడ్జి నిర్మిస్తున్నందున రాకపోకలకు అంతరాయం కలగకుండా బ్రిడ్జి పక్క నుండి రోడ్డు ఏర్పాటు చేశారు గత రాత్రి నుండి కురిసిన వర్షానికి ఆ రోడ్డు పూర్తిగా జలమయమై పోవడంతో ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టారు, సూరారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నాంపల్లి అక్కడే ఉండి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలకు సూచనలు ఇస్తూ అప్రమత్తం చేశారు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండకూడదని సమాచారం అందిస్తే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని ఆయన గ్రామస్తులకు సూచించారు.


## ఐ.డి.ఓ.సి. లో వినాయకుడికి కలెక్టర్ పూజలు



**-హాజరైన ఆయా శాఖల జిల్లా అధికారులు....**

**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు - 27 ( మన వార్త ప్రతినిధి)**
వినాయక చవితి సందర్భంగా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మట్టి గణపతి విగ్రహాన్ని బుధవారం ఏర్పాటు చేయగా వినాయకుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడు జిల్లా ప్రజలను అందరిని సుఖ సంతోషాలు,శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని కోరుతూ... అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేసారు. ప్రజలందరూ మట్టి గణపతులను మాత్రమే పూజించాలని, మన పర్యావరణాన్ని కాపాడాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, ఏఓ రాంరెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాంచందర్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, డీ డబ్ల్యూఓ లక్ష్మీరాజం, ఎల్డీఎం మల్లికార్జునరావు, తహసీల్దార్లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ టిఆర్ఎస్ పట్టణశాఖ ఆధ్వర్యంలో వినాయకుడికి పూజలు



**వేములవాడ ఆగస్టు 27,(మన వార్త ప్రతినిధి)**
వేములవాడలో బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో నెలకొల్పిన వినాయకుడిని పార్టీ శ్రేణులతో కలిసి దర్శించుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థం రాజు, ప్రసాద్ రావు, నరాల దేవేందర్,వెంగలి శ్రీకాంత్ గౌడ్ దంపతులు ,మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్,మారం, కుమార్, జోగిని శంకర్, సిరిగిరి చందు, నీరటి మల్లేశం, రవీందర్, సత్యనారాయణ రెడ్డి , మహేందర్ యాదవ్,కిరణ్ కుమార్,అరుణ్, సాయి గౌడ్ తదితరులు.

## గొల్లగూడెం గ్రామంలో గణేశ్ ప్రతిష్ఠ మహోత్సవం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 27 (మన వార్త ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం గొల్లగూడెం గ్రామంలో వినాయకుడి ప్రతిష్ఠ మహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ యువత సకల శ్రద్ధలతో ప్రతిష్టా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగా, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "ప్రతి ఏటా జరుగుతున్న గణేశ్ మహోత్సవం గ్రామానికి ఐకమత్యం, ఆనందం తీసుకువస్తుంది. పిల్లలు, పెద్దలు అందరూ కలిసి భక్తి భావంతో పాల్గొనడం మా గ్రామ సంప్రదాయం" అని పేర్కొన్నారు. గ్రామంలోని యువకులు, పిల్లలు, పెద్దలు అందరూ కలిసి భక్తి, ఉత్సాహాలతో వినాయకుని మహోత్సవాన్నిహొఘనంగా జరిపారు.

## కనకమామిడి గ్రామంలో చుక్కలు చూపిస్తున్న విధికుక్కలు



**-ప్రమాదం జరిగితే తప్ప పట్టించుకోరా అంటున్న గ్రామ ప్రజలు...**

**మొయినాబాద్ ఆగష్టు 27:(మన వార్త ప్రతినిధి)**
మొయినాబాద్ మండల కేంద్రం లోని కనకమామిడి గ్రామంలో కుక్కలు కుప్పలు తెప్పలుగా తిరుగుతున్న పట్టించుకోని గ్రామ అధికారులు,ఎక్కడ చూసిన కుక్కలే దర్శనం ఇస్తున్నాయి మా పిల్లలకు జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాద్యులు అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామ సభలో పలు మార్లు సమస్యని చెప్పిన పట్టించుకోని అధికారులు, ఇప్పటికైనా దయచేసి కుక్కలని గ్రామం నుంచి తరలించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి...




**-కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్...**

**చేగుంట, ఆగష్టు 27 (మన వార్తా ప్రతినిధి)**
రాష్ట్రంలో రానున్న మూడు రోజులు ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ అన్నారు. మండలంలో ఉన్న పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు. వినాయక మండపాల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, ముఖ్యంగా కరెంట్ విషయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆర్గనైజర్లు, కార్యవర్గసభ్యులకు సూచించారు. అదేవిధంగా ప్రతి గ్రామ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని, కాంగ్రెస్ నాయకులకు సూచించారు నాయకులు, కార్యకర్తలు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. పురాతన ఇళ్లలో నివాసం ఉన్నవారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలని సూచించారు. వర్షాలతో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే డయల్ 100 నెంబర్లకు కాల్ చేయాలని సూచించారు.

## గత రాత్రి నుండి కురుస్తున్న వర్షాలు కూలిన ఇల్లు ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు ఆవేదన...





**చిన్న శంకరంపేట ఆగష్టు 27(మన వార్తా ప్రతినిధి)**
చిన్న శంకరంపేట మండలంలో గత రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సూరారం గ్రామంలో యాట కిష్టయ్య, కటికె బన్సిలాల్, సారా రుకుంబాయిలకు చెందిన నివాస ఇల్లు కూలిపోవడం జరిగింది, స్పందించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు, విషయం తెలుసుకున్న స్థానిక పంచాయతీ కార్యదర్శి నాంపల్లి బాధితుల ఎల్ల వద్దకు వెళ్లి వారిని పరామర్శించి వారికి అన్ని వస్తువులు ఏర్పాటు చేస్తామని భరోసా కల్పించారు, అధికారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం ప్రయత్నిస్తామని ఆయన బాధితులకు తెలిపారు, యువజన కాంగ్రెస్ నాయకుడు రాజ్ కుమార్ గౌడ్, మైనార్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు అక్బర్, బాదిత కుటుంబాలను పరామర్శించి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ దృష్టికి తీసుకుపోయి ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ సహకారంతో అన్ని విధాల బాధ్యత కుటుంబాలను ఆదుకుంటామని వారు భరోసా కల్పించారు,

## వినాయక చవితి పండగ సందడి...



**జమ్మికుంట, ఆగస్టు 27( మన వార్త ప్రతినిధి):**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో సందడి నెలకొంది. వినాయ వ్రతానికి సంబంధించిన పత్రులు, పూలు,పండ్లు,గణపతి ప్రతిమలను భక్తులు కొనుగోలు చేశారు. ఇంటింటా ,వావడ వాడలో గణపతి విగ్రహాలను నెలకొల్పిహొపూజలు చేశారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మట్టి గణపతి-మహా గణపతి..



**-కిరణ్ గండికోట ఆధ్వర్యంలో మట్టి గణపతికి ఘనంగా నవరాత్రులు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 27 (మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఆర్టీసీ ప్రాంగణంలో కొలువై ఉన్న మైసమ్మ తల్లి దే వా ల య ం ల ో పర్యావరణహితాన్ని కాంక్షిస్తూ.. కిరణ్ కుమార్ గండికోట ఆధ్వర్యంలో మట్టి గణపతికి ఘనంగా గణపతి నవరాత్రులు.. పూజాది కైంకర్యాలను నిర్వహించిన కొండవీటి దత్తాత్రేయ శర్మ..పాల్గొన్న కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్ ప్రకృతి పూజగా ప్రసిద్ధిగాంచిన.. అందరిలో ఐక్యతా భావనను కల్గించే పండగ వినాయక చవితిమానవ జీవితం ప్రకృతితో ముడిపడి ఉందని ఈ పండగ నిరూపిస్తుంది. పూర్వకాలంలో మట్టి విగ్రహాలనే పూజించేవారు. ఇది ప్రకృతికి ఎలాంటి హానీ తలపెట్టదు. మట్టితో తయారు చేసినవి నీటిలో తేలికగా కరిగిపోతాయి. నీరు ఏ విధంగానూ కలుషితం కాదు. రంగుల విగ్రహాల తయారీలో రసాయనాలను వినియోగిస్తారు. ఇవి నీటిలో కరగవు. వీటి వల్ల నీరు కలుషితమై నిమజ్జనం చేసే చెరువులు, కుంటల్లో నివసించే జీవులు ప్రాణాలు కోల్పోతాయి. మానవులు, ఇతర జీవులపై దీని ప్రభావం దీర్ఘకాలంలో ఉంటుంది. పర్యావరణహితమైన మట్టి గణపతి మహాగణపతి..మట్టి గణపతిని పూజించాలి పర్యావరణాన్ని కాపాడాలి అనే ఉద్దేశంతో.. నిత్యం వేలాదిమంది ప్రజలు ప్రయాణించే కొత్తగూడెం బస్టాండ్ ఆవరణలో కొలువై ఉన్న మైసమ్మ తల్లి ఆలయంలో మట్టి గణపతిని ప్రతిష్టించి గణేష్ వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తుండడం పట్ల కిరణ్ కుమార్ గండికోట కు పలువురు అభినందనలు తెలియజేశారు. వినాయక చవితి పూజ కార్యక్రమంలో చదలవాడ సూరి, సురేష్ శ్రీనగర్, అఫ్జల్, కంచు శ్రీనివాస్, రామ్ నాయక్, హమాలి రాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**-మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి...**

**మొయినాబాద్ ఆగష్టు 27:(మన వార్త ప్రతినిధి )** మొయినాబాద్ మండలం లోని ప్రతి గ్రామంలో గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ పవన్ కుమార్ రెడ్డి సూచించారు. రాత్రి 10 గంటల తర్వాత డీజే, శబ్ద కాలుష్యం, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని,అవంచానియా సంఘటనలు జరిగితే వెంటనే పోలీస్ సిబ్బందికి గాని లేదా డయల్ 100 కి సంప్రదించాలి అని సీఐ పవన్ కుమార్ రెడ్డిహొతెలిపారు.

### జలమయమైన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులను సురక్షితంగా

# బయటకు తీసుకువచ్చిన పోలీసులు



**రామయంపేట ఆగస్టు 27 (మన వార్తా ప్రతినిధి)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో 350 మంది విద్యార్థులు చిక్కుకుపోయారు, గత రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం నీటివర్ధ కాలనీలోకి చేరడంతో హాస్టల్ ప్రాంగణమంతా జలమయమైంది, వెంటనే స్పందించిన పోలీస్ అధికారులు స్థానిక ఎస్సై బాలరాజు తన సిబ్బందితో హాస్టల్ వద్దకు చేరుకొని తాడు సహాయంతో 3050మంది విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చి వేరే ఆశ్రమానికి తరలించారు. విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించారు.

## కోళ్ల ఫారంలోకి చేరిన నీరు పదివేల కోళ్ళు మృతి...



**-సుమారు 20 లక్షల ఆస్తి నష్టం...**

**నిజాంపేట ఆగష్టు 27(మన వార్తా ప్రతినిధి)** నిజాంపేట మండలం నందిగామగ్రామంలో భారీ వర్షాలకు గ్రామానికి చెందిన రైతు లద్దబాబు పౌల్ట్రీ ఫామ్ లోకి వరదనీరు చేరడంతో సుమారు పదివేల కోళ్లు మృత్యువాత పడ్డాయి. దీంతో రైతు బోరున విలపించాడు. ఈ అకాల భారీ వర్షానికి సుమారు 20 లక్షల ఆస్తి నష్టం వాటిలిందని ప్రభుత్వం స్పందించి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

## మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం...



**చిన్న శంకరంపేట ఆగష్టు 27 (మన వార్త ప్రతినిధి)**

మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, ఎన్ఆర్ఐ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు, చిన్న శంకరంపేట మండలంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి గణపతి పూజించాలని పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, రసాయన పదార్థాలతో తయారు చేసిన గణపతులను చెరువులలో నిమర్జనం చేస్తే వాటి ద్వారా నీటిలో కలుషితం ఏర్పడి చెరువులో ఉన్న చేపలు మృతి చెందడంతో పాటు పశువులు కూడా నీరు తాగితే వాటికి జబ్బులు రావడం జరుగుతుందని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎన్నారై చంద్రశేఖర్ తో పాటు నిద్రబోయిన స్వామి, ఉడుత శ్రీమన్, కుమ్మరి లింగం, తుపాకుల శ్రీనివాస్, బొమ్మెర బోయిన స్వామి, మహేష్, సుంకర వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న ఇళ్లకు టార్పాలిన్లు అందజేసిన ఎన్ఆర్ఐ...



**చిన్న శంకరం పేట** మండల కేంద్రంలో గత రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షానికి శిథిలావస్థలో ఉన్న ఇల్లు కురుస్తుండడంతో విషయం తెలుసుకున్న ఎన్ఆర్ఐ చంద్రశేఖర్ బాధితులు బాలయ్య రాజు ఇళ్ల వద్దకు వెళ్లి వారు సురక్షితంగా ఉండే విధంగా టాపర్లు అందజేశారు, వర్షాలు అధికంగా కురుస్తున్నందున అత్యవసర సమయంలోనే బయటకు రావాలని, శిథిలావస్తలో ఉన్న ఇళ్లలో ఉండకూడదని పంచాయతీ కార్యదర్శి కి లేదా పోలీసులకు, రెవెన్యూ సిబ్బందికి, సమాచారం అందిస్తే సురక్షిత ప్రాంతాలకు పంపించడం జరుగుతుందని చంద్రశేఖర్ తెలిపారు, వర్షం పడే సమయంలో విద్యుత్ స్తంభాల వద్దకు రాకూడదని ఎవరు కూడా చెట్ల కింద ఉండకూడదని ఏదైనా విద్యుత్ సమస్య వస్తే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి అధికారులతోనే మరమ్మతులు చేయించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో కుమార్ లింగం, నిద్రబోయిన స్వామి, శ్రీమన్, తుపాకుల శ్రీనివాస్, బొమ్మెర బోయిన స్వామి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు తెగిపోయిన రోడ్డు నిలిచిపోయిన వాహనాలు...



**చేగుంట ఆగష్టు 27(మన వార్త ప్రతినిధి)**

చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో బుధవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి రవాణా రోడ్డు తెగిపోయింది. సుమారు నాలుగు గంటల పాటు కురిసిన కుండపోత వర్షానికి రహదారులన్నీ అతలకుతలం అయ్యాయి. రహదారులపై వరద నీరు నిలిచిపోవడంతో వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ అకాల వర్షంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## 13 సంవత్సరాలుగా మట్టి వినాయకులను పూజిస్తూ పంపిణీ..



**జమ్మికుంట, ఆగస్టు 27( మన వార్త ప్రతినిధి):** పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజించాలంటూ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గుడి మల్ల బలరాం అన్నారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు బలరాం గత 13 సంవత్సరాలుగా పర్యావరణాన్ని రక్షించాలంటూ మట్టి వినాయకుని తయారు చేస్తూ కొందరికీ అందజేయడంతో పాటు తాను ఇంటిలో మట్టి వినాయకుని పూజిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణానికి ఏ విధమైన నష్టం ఉ ఒడదని అదే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో కానీ వివిధ రకాల రసాయనాలతో చేసిన వినాయకులను పూజించి నిమజ్జనం చేసేటప్పుడు అందులో ఉన్న రసాయనాల వల్ల నీటిలో ఉన్న జీవరాశులన్నీ చనిపోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా మీరు కలుషితమై అనేకమైన వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయని అందువల్ల ప్రజలందరూ మట్టి వినాయకులవైపే ఆసక్తి చూపాలని ఆయన కోరారు. అంతేకాకుండా తాను పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాల కోరపల్లిలో విద్యార్థినీ విద్యార్థులలో భక్తి భావన, సృజనత్మకతను పెంపోందిచి,పర్యావరణను రక్షించే ఉద్దేశ్యం తో తనూ చేస్తూ పిల్లలతో మట్టి వినాయకుడిని చేపించారు. అందరి ఇండ్లల్లో మట్టి వినాయకుని పూజించాలని తెలిపారు.

## కుండపోత వర్షం జలమయమైన జాతీయ రహదారులు...



**నార్సింగి ఆగష్టు 27 (మనం వార్తా ప్రతినిధి)** మెదక్ జిల్లా నార్సింగి మండల ద్రంలో కుండపోతగా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలతో పాటు నేషనల్ హైవే 44 తో పాటు రహదారులు జలమయమయ్యాయి మంగళవారం నుంచి కురుస్తున్న వర్షానికి నేషనల్ హైవే 44 జాతీయ రహదారి తో పాటు పలు రహదారులు నీట మునిగాయి దీంతో నార్సింగి సమీపంలో ఉన్న వల్లభాపూర్ వద్ద నేషనల్ హైవే 44 హైవే మీద నుంచి వర్షపు నీళ్ళతో రాకపోకలు స్తంభించాయి కుండ పోత వర్షానికి గుండు చెరువు, కామన్ చెరువు గన్నేర వాగు, పొంగిపొర్లుతున్నాయి పెద్దతండ చెరువు కట్ట తెగిపోయి అక్కడ ఉన్న కొంతమందిని జెసిబి సహాయంతో తండవాసులు సురక్షితమైన స్థలానికి చేర్చారు కురుస్తున్న వర్షానికి నార్సింగి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో పెంకుటిల్లు కూలిపోయాయి, భారీ వర్షం నేపథ్యం లో తాసిల్దార్ గ్రేసీ బాయ్ , స్థానిక ఎస్సై సృజన, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, క్షేత్రస్థాయిలో మండల ప్రజలకు సూచనలు సలహాలు చేశారు నీటి నిలువలు తొలగించేందుకు అధికారులు నాయకులు మండల నాయకులు అప్రమత్తంగా ఉన్నారు, భారీ వర్షంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎస్ఐ సృజన తన సిబ్బందితో కలిసి విధులు నిర్వహిస్తూ వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలుచేపట్టారు.



## మండప వివరాలను ఆన్లైన్లో నమోదు చేయండి ఎస్సై నరేష్



**మల్యాల, ఆగష్టు 27(మన వార్త ప్రతినిధి)**

గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలోని పోలీస్ సిబ్బంది మండలంలోని పలు గణేష్ మండపాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మండప నిర్వహకులకు తగు సూచనలను చేస్తూ.. నిత్యం మండపాలను పర్యవేక్షించాలని, వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని నిర్వహకులకు తెలియజేశారు.

## మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం...

**జమ్మికుంట, ఆగస్టు 27( మన వార్త ప్రతినిధి):**

ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పాత అంబేద్కర్ వద్ద పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి నాయకులు జమ్మికుంట పట్టణంలో మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాన్ని దహనం చేసి, కొందరు మతోన్మాదులు కాలుతో తన్నారు దాన్ని ఖండిస్తూ వారు చేసిన సంఘటనను మాట్లాడిన సంఘటనలను మరియు పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ మాట్లాడిన విధానాన్ని ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పథకాలను ముందుకు తీసుకెళు న్న కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓర్వలేక చేస్తున్న చిల్లర విధానాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూడెం సారంగపాణి, జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక- శివ కుమార్ గౌడ్, జమ్మికుంట మండలం మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న, జమ్మికుంట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి శ్రీనివాసు, పొనగంటి రవీందర్, మార్కెట్ డైరెక్టర్ మానుపాటి సూర్య, మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం, పొన్నగంటి విష్ణువర్ధన్, పాతకాల అనిల్, చంచల శ్రీనివాస్, రాజమౌళి, కిరణ్, దొడ్డు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం అంచున పోచారం జలాశయం

# రాకపోకలు బంద్




అల్ప పీడన ప్రభావంతో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తోంది. నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం జలాశయం ప్రమాదపు అంచున ఉందని స్థానికులు తెలిపారు. మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి జలాశయం ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద పోటెత్తింది. దీంతో జలాశయంపై సుమారు 8 అడుగుల మేర వరద ప్రవహించడంతో ప్రమాద ఘంటికలు ఏర్పడ్డాయి. బుధవారం సాయంత్రం 1.30లక్షల క్యూసెక్కుల నీరు జలాశయం పైనుంచి ప్రవహించడంతో మెదక్ - ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై వరదనీరు చేరి రాకపోకలు స్తంభించాయి. మంజీరా నదిలోకి 1,30,000 క్యూసెక్కుల నీరు వెళ్తుండడంతో తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకురావొద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# చరిత్రతో నరేంద్ర మోదీ పోటీ



నరేంద్ర మోదీ సదా ఒక పరిపూర్ణ ప్రదర్శనకారుడు. ఆయనకు ఒక వేదిక, ఒక మైక్ ఇవ్వండి. ఆయన ఉపన్యాసానికి సభికులు మంత్రముగ్ధులైపోతారు. మోదీ మాటలకు తరచు కరతాళ ధ్వనులు మిన్నంటుతాయి. ఆయన సభలలో సాధారణంగా కనిపించే దృశ్యమిది. ఈ వారం లోక్‌సభలో ప్రధాని మోదీ 102 నిమిషాల పాటు ప్రసంగించారు. కాంగ్రెస్‌పై కఠోర విమర్శలు గుప్పించారు. తన పాలనా ఘనతను చాటుకోవడం, కాంగ్రెస్‌పై దాడిచేయడం ఆయన ఎంతగానో ఇష్టపడే, ఆనందించే విషయాలు. లోక్‌సభలో ఆయన ప్రసంగం కొంచెం ఎక్కువగానే సాగింది. అయితే పార్లమెంటులో మోదీ ప్రసంగించడం చాలా చాలా అరుదు గనుక ఆయన సుదీర్ఘ ప్రసంగం పట్ల ఎవరూ అసంతృప్తి చెందలేదు. ఆపరేషన్ సిందూర్ సందర్భంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఆక్షేపించిన వారిపై మోదీ నిర్దయగా తీవ్ర విమర్శలు చేశారు. విశేషమేమిటంటే ఆయన ప్రసంగంలో, సమస్త భారతీయులకు సుపరిచితమైన ఒక పేరు పదే పదే ప్రస్తావితమయింది. తన కంటే ముందు ప్రధానమంత్రిగా ఉన్న వారిలో ఒకరైన జవహర్ లాల్ నెహ్రూ గురించి మొత్తం 14 సార్లు పేర్కొన్నారు. ప్రతిసారీ దేశ పాలకుడుగా నెహ్రూ 'అపరాధాల'ను మోదీ ప్రస్తావించారు. మోదీ మనసులో నెహ్రూ పట్ల వ్యతిరేకత అంతగా ఎందుకు గూడుకట్టుకుపోయింది? ఆయన ఆలోచనలు నిరంతరం నెహ్రూ పట్ల ఒక తిరస్కారభావంతో ఎందుకు నిమగ్నమవుతున్నాయి? ఇందుకు కారణాలేమిటో చూద్దాం.నెహ్రూ 1964లో కీర్తిశేషుడు అయ్యారు. మోదీ నవ యవ్వనంలో ఉన్న కాలమది. నెహ్రూ తరవాత, మోదీతో సహా 13 మంది భారత ప్రధానమంత్రి పదవిని అధిష్టించారు. ఇందిరాగాంధీ హయాంలో మోదీ రాజకీయాలలోకి వచ్చారు. 1975లో విద్యార్థి క్రియాశీలిగా ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటంలో పాల్గొనడం ద్వారా మోదీ రాజకీయ జీవితం ప్రారంభమయింది. ఏ ఒక్క ప్రధానమంత్రి వల్లనైనా మోదీ నష్టపోవడం జరిగి ఉంటే ఆ ప్రధాని ఇందిరే కావచ్చు. ఎందుకంటే మోదీతో సహా వందలాది రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకర్తలను ఆమె అరెస్ట్ చేయించారు. అయినా ప్రధాని మోదీ హేళనకు గురయ్యే గత ప్రధానమంత్రులలో ఇందిర చాలా అరుదుగా ప్రస్తావితమవుతారు. ఆయన ఎప్పుడూ అపహసించేది జవహర్ లాల్ నెహ్రూనే. తొలుత ఒక విషయాన్ని నొక్కి వక్కాణించవలసి ఉన్నది. నెహ్రూ నిస్సందేహంగా నికార్సయిన లౌకికవాది. దేశ ప్రధానమంత్రిగా జాతి జీవనంలో లౌకిక విలువలు వర్ధిల్లేందుకు ఆయన అంకిత భావంతో కృషి చేశారు. భారత్ ఎట్టి పరిస్థితులలోను ఒక 'హిందూ రాష్ట్ర' లేదా ఒక 'హిందూ పాకిస్థాన్'గా పరిణమించకూడదని నెహ్రూ మనఃపూర్వకంగా విశ్వసించారు, ఆకాంక్షించారు. ఈ కారణంగానే ఆయన తరచు హిందుత్వ శక్తులతో ఘర్షించేవారు. భారతీయ సమాజంలో వారి ప్రభావాన్ని తగ్గించేందుకు, సామాజికంగా బహిష్కరించేందుకు ఆయన ఎన్నో విధాలుగా కృషి చేశారు. మహాత్మా గాంధీని హిందూ మత దురభిమాని ఒకడు హతమార్చడం నెహ్రూను కలచివేసింది. హిందూ మతతత్వ శక్తులను సవాల్ చేయాలని నెహ్రూ దృఢంగా సంకల్పించుకున్నారు. బహుళ మత సమాజంగా భారత్ వర్ధిల్లాలని ఆయన ప్రగాఢంగా ఆశించారు. హిందూ మతతత్వం తన రాజకీయ దృక్పథానికి పూర్తిగా విరుద్ధం గనుక ఆయన తుదకంటా దానిపై రాజీలేని పోరాటం చేశారు. మరి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌కు నెహ్రూ ప్రధాన 'శత్రువు' కావడంలో ఆశ్చర్యమేమీ లేదు సంఘీయులు ఆయన్ని సైద్ధాంతికంగాను, రాజకీయంగానూ తీవ్రంగా వ్యతిరేకించారు, విద్వేషించారు.ఆరెస్సెస్ సైద్ధాంతిక శిక్షణతో జీవితంలోకి ప్రవేశించిన వ్యక్తి నరేంద్ర మోదీ. సంఘ్‌ను, ఇతర హిందుత్వ సంస్థల ప్రభావాన్ని కట్టడి చేసేందుకు ప్రయత్నించిన నెహ్రూను ఆయన సదా ఒక దుష్ట స్వభావుడుగానే చూశారు. మోదీ రాజకీయ విశ్వాసాలను మౌలికంగా ప్రభావితం చేసిన వ్యక్తి, సంఘ్‌కు సుదీర్ఘకాలం సర్ సంఘ్ చాలక్‌గా ఉన్న, గురూజీగా సుప్రసిద్ధుడు అయిన ఎమ్ఎస్ గోల్వాల్కర్. 1940 నుంచి 1973 దాకా సంఘ్ అధినేతగా ఉన్న గోల్వాల్కర్ , నెహ్రూను తన ప్రధాన ప్రత్యర్థిగా పరిగణించారు. ప్రథమ ప్రధానమంత్రి పట్ల గోల్వాల్కర్‌కు అటువంటి అభిప్రాయం ఉన్నప్పుడు ఆయన ప్రచండ శిష్యుడైన మోదీ, నెహ్రూను వ్యతిరేకించడంలో ఎందుకు వెనుకబడి ఉంటారు? నెహ్రూ పట్ల మోదీ తీవ్ర వ్యతిరేకతకు రెండో కారణం కాంగ్రెస్ పార్టీ తీరుతెన్నులే. నెహ్రూ మరణానంతరం కాంగ్రెస్ పార్టీ ఆయన్ని ఒక దైవాంశ సంభూతుడుగా ఆరాధించింది. స్వతంత్ర భారతదేశానికి నెహ్రూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన నాయకుడు అన్న వాస్తవాన్ని అలక్ష్యం చేసింది. ప్రధానమంత్రిగా 17 ఏళ్ల పాలనలో నెహ్రూ సాఫల్య వైఫల్యాలపై నిష్పాక్షిక చర్చను ప్రోత్సహించలేదు. నెహ్రూ సామ్యవాద విధానాలపై విమర్శలను సహించలేదు. ఆయన అనుసరించిన కశ్మీర్, చైనా విధానాలు సరైనవేనని సమర్థించింది. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నెహ్రూ విధానాల ప్రభావాన్ని, చారిత్రక వారసత్వాన్ని రూపుమాపేందుకు అనేక విధాలుగా ప్రయత్నిస్తూ వస్తోంది. ఇది మూడో వివాదాస్పద విషయాన్ని ప్రస్తావించడాన్ని అనివార్యం చేస్తుంది. దేశ రాజకీయాలలో నెహ్రూ గాంధీ కుటుంబ ఆధిపత్యమే ఆ అంశం. నెహ్రూ అనంతర కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం వంశపారంపర్య రాజకీయాల ప్రాబల్యంతో ప్రధానంగా ప్రభావితమయింది. కాంగ్రెస్‌ను ఒక కుటుంబ జాగీరుగా మార్చి వేసింది ఇందిరాగాంధీయే అయినప్పటికీ 'వంశ పారంపర్య' రాజకీయాలకు ఆద్యుడుగా నెహ్రూను తప్పుపడుతున్నారు. ప్రధానమంత్రి పదవిలో ఆయన వారసుడుగా లాల్ బహదూర్ శాస్త్రి ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికయ్యారన్న వాస్తవాన్ని నెహ్రూను విమర్శిస్తున్నవారు విస్మరిస్తున్నారు. 'నెహ్రూ వారసుల చర్యలు ఆయన పేరు ప్రతిష్ఠలకు తీరని నష్టాన్ని కలిగించాయని' చరిత్రకారుడు రామచంద్ర గుహ అన్నారు. ఇది పూర్తిగా నిజం. నెహ్రూ పట్ల మోదీ వ్యతిరేకతకు కారణమైన మరో ప్రధాన విషయాన్ని పేర్కొంటాను. నరేంద్ర మోదీ అసాధారణంగా ఆకట్టుకునే వ్యక్తి అనడంలో ఎవరికీ రెండో అభిప్రాయం లేదు. మోదీ గత ఏడాది తనను తాను 'జైవికంగా జన్మించని అవతారపురుషుడు'గా అభివర్ణించుకున్నారు. అటువంటి తనకు, భారతదేశ మహోన్నత ప్రధానమంత్రిగా గుర్తింపు పొందాలన్న తన ఆకాంక్షకు మధ్య అడ్డుగా ఉన్న ఏకైక వ్యక్తి నెహ్రూయే అని మోదీ భావిస్తున్నారు. భారత ప్రధానమంత్రి పదవిలో సుదీర్ఘకాలం కొనసాగిన నేతగా మోదీ ఇటీవలే ఇందిరాగాంధీ రికార్డును అధిగమించారు. ఇప్పుడు తనకు, శాశ్వత ప్రభావదాయక గణాంక మైలురాయికి మధ్య నెహ్రూ మాత్రమే అడ్డుగా ఉన్నారు. అయితే ఇది కేవలం ఒక రికార్డు బద్దలుగొట్టే అంకెల క్రీడ కాదు. నెహ్రూవియన్ భారత్ భావనను పూర్తిగా విడనాడి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రబోధాల ప్రాతిపదికన ఒక 'కొత్త' భారతదేశాన్ని నిర్మిస్తున్న ప్రప్రథమ ప్రధానమంత్రిని తానేనన్న భావన తన అనుయాయుల మనసుల్లో సుస్థిరంగా నెలకొల్పేందుకు నెహ్రూపై తన దృష్టిని నిరంతరాయంగా కేంద్రీకరించవలసిన అవసరం మోదీకి ఉన్నది. ఒక పురాతన నాగరికత వైభవాన్ని, ప్రాచీన హిందూ మత గ్రంథాల స్ఫూర్తిని ఆరెస్సెస్ కీర్తిస్తుండగా వైజ్ఞానిక దృక్పథం, నవీన సాంకేతికతల ఆలంబనతో ఒక ఆధునిక సమాజాన్ని నిర్మించేందుకు నెహ్రూ కృషి చేశారు. భారత్ భావనపై ప్రభావశీల నెహ్రూవియన్ ఏకస్వామ్యాన్ని బద్దలు గొట్టేందుకు నెహ్రూ కీర్తికాయాన్ని కూల్చివేయాల్సిన అవసరం మోదీకి ఉన్నది. అందుకు ఏకైక మార్గం విదేశాంగ విధానం నుంచి దేశీయ వ్యవహారాల దాకా నెహ్రూ తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శించడమే. వ్యక్తిగా, పాలకుడుగా నెహ్రూ లోపాలను ఎత్తి చూపడం ద్వారా చరిత్రలో ఆయన సమున్నత స్థానాన్ని తక్కువ స్థాయికి కుదించివేయడమే ప్రధాని మోదీ ప్రధానలక్ష్యంగా ఉన్నది. ఈ లక్ష్య సాధనలో మోదీ, ఆయన మద్దతుదారులు ఒక మౌలిక తప్పు చేస్తున్నారు: అర్ధ సత్యాలు, అబద్ధాలతో నెహ్రూ ఘనతను కళంకితం చేయడానికి ఎంతగా ప్రయత్నిస్తున్నారో అంతకంటే మరెంతో ఎక్కువగా ఆయన శతాధిక కోట్ల భారతీయుల మనసుల్లో సజీవంగా వెలుగొందుతున్నారు.

# అమెరికా ద్వంద్వనీతి...



తనకుతాను అగ్రరాజ్యంగా చెప్పుకుంటూ.. ప్రపంచ దేశాలకు పెద్దన్నలా వ్యవహరిస్తున్నానని భావిస్తున్న అమెరికా.. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయిల్-గాజా యుద్ధాల పట్ల ద్వంద నీతిని ప్రదర్శిస్తున్నది. ఉక్రెయిన్‌పై రష్యా దాడికి పరోక్ష సహకారం అందిస్తున్నారనే ఆరో పిస్తూ.. ట్రంప్ ఇప్పటికే భారత్‌పై యాభై శాతం సుంకాలు విధించారు. అంతేకాకుండా రష్యాకు సహకరించే చైనాతోపాటు ఇతర దేశాలపైనా చర్యలుంటాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో సామాన్య పౌరుల మరణాల గురించి ప్రస్తావిస్తున్న అమెరికన్ ప్రెసిడెంట్‌కు.. ఇజ్రాయిల్-గాజా యుద్ధంలో మరణిస్తున్న చిన్నారులు, మహిళలు, వృద్ధుల మృత్యుఘోష వినిపించడం లేదా? ఆకలితో అలమటిస్తూ పోషకాల లోపంతో మరణిస్తున్న చిన్నారుల ఆర్తనాదాలు చెవికెక్కడం లేదా? స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం, మానవ హక్కులు అంటూ ప్రపంచానికి ప్రవచనాలు బోధించే అమెరికా.. రెండు ప్రధాన యుద్ధాల పట్ల ద్వంద్వ నీతిని ప్రదర్శిస్తున్నది. అగ్ర రాజ్యం మాటలు, చేతల మధ్య స్పష్టమైన వైరుధ్యం కనిపి స్తున్నది. దీంతో అగ్రరాజ్యం నైతికతలో రాజకీయ ప్రయోజనాలే ప్రధానమని స్పష్టంగా అర్థమవుతున్నది. నాటోలో సభ్యత్వం కోసం ఉక్రెయిన్ పావులు కదుపు తున్నదని తెలియగానే 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ప్రారం భించింది. అయినా 2022లో ఉక్రెయిన్ నాటోలో సభ్యత్వం కోసం దరఖాస్తు చేయగా.. దాడులను మరింత ముమ్మరం చేసింది. ఉక్రెయిన్‌కు నాటోలో సభ్యత్వమిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అగ్రరాజ్యాన్ని సైతం హెచ్చరించింది. అయితే సభ్యత్వం ఇవ్వాలా?వద్దా? అనే దానిపై నాటో దేశాలు ఇప్పటికీ తమ నిర్ణయాన్ని ప్రకటించకపోయినా.. రష్యా దాడులను అవి ఖండించాయి. రష్యా చర్యలను అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనగా, ఐరోపా భద్రతకు ముప్పుగా అభివర్ణించాయి. రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా చమురు, గ్యాస్, వాణిజ్యం, ఆర్థిక లావాదేవీలపై ఆంక్షలు విధించాయి. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవద్దని ఇతర దేశాలపై ఒత్తిడి తెస్తున్నాయి. అంతేకాకుండా అమెరికాతోపాటు జర్మనీ, బ్రిటన్, నార్వే, డెన్మార్క్, స్వీడన్, నెదర్లాండ్స్, పోలాండ్, లిథువేనియా వంటి యూరోపియన్ దేశాలు ఉక్రెయిన్‌కు యుద్ధ ట్యాంకులు, యాంటీ ట్యాంక్ క్షిపణులు.. డ్రోన్లు, ఇతర ఆయుధాలు సరఫరా చేయడమే కాకుండా ఆర్థిక సహకారమందిస్తున్నాయి. మరోవైపు రష్యా ఆస్పత్రులు, పాఠశాలలపైనా దాడులు చేస్తున్నదని గగ్గోలు పెడుతున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన ఏడాదిన్నర తర్వాత అంటే 2023 అక్టోబర్ లో ఇజ్రాయిల్-గాజా యుద్ధం ప్రారంభమైంది. అయితే ఇక్కడ ఇజ్రాయిల్ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నది. పాఠశాలలు, ఆస్పత్రులు, సామాన్య పౌరులు నివసించే ఇండ్లు అనే తేడా లేకుండా బాంబుల వర్షం కురిపిస్తున్నది. చిన్నారులు, మహిళలు, వృద్ధులను సైతం బలితీసుకుంటున్నది. మాన వతా సహాయం అందకుండా అడ్డుగోడగా నిలిచి ఆకలి మరణాలకు కారణమవుతున్నది. కానీ ఇవేమీ అగ్రరాజ్యం అమెరికాకు కనిపించడం లేదు. అయితే గాజాపై దాడులను కనీసం ఖండించని అమెరికా.. మరోవైపు ఇజ్రాయిల్‌కు బిలియన్ డాలర్ల ఆయుధాలను సరఫరా చేస్తున్నది. యుద్ధ నేరాల విషయంలో రష్యాపట్ల కఠినంగా వ్యవహరించిన అమెరికా.. ఇజ్రాయిల్ విషయంలో మాత్రం ఐక్యరాజ్య సమితి భద్రతా మం డలిలో వచ్చిన తీర్మానాలను వీటో చేసింది. ఇజ్రాయిల్ యథేచ్ఛగా అనేక ఉల్లంఘనలకు పాల్పడుతున్నా ఎటువంటి ఆంక్షలు విధించలేదు. కనీసం విమర్శించనూలేదు. గాజాతో పోల్చుకుంటే ఉక్రెయిన్‌లో మరణాల శాతం చాలా తక్కువ. 2023 అక్టోబర్ నుంచి గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల్లో సుమారు 60వేల నుంచి 80 వేలమంది వరకు మరణించారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ, నేచర్ నివేదికల ద్వారా స్పష్టమవు తున్నది. ఇందులో సుమారు పద్దెనిమిది వేల మంది చిన్నారులు ఉండగా, పదిహేను వేల కంటే ఎక్కువ మంది మహిళలు ఉన్నారు. రెండు వేల మంది వరకు వృద్ధులు ఉన్నట్టు అంచనా. పందొమ్మిది లక్షల మంది నిర్వాసితులయ్యారు. గాజాలో మరణించిన వారిలో 59.1 శాతం మహిళలు, చిన్నారులు, వృద్ధులున్నారని లాన్సెట్ ఒక నివేదికలో స్పష్టం చేసింది. ఇప్పటికే వందలాది మంది ఆకలితో మరణించినట్టు పలు రిపోర్టుల ద్వారా తెలుస్తున్నది. ఇందులోనూ ఎనభై శాతం మంది చిన్నారులు ఉండడం మనసులను కలచివేస్తున్నది. అదే ఉక్రెయిన్‌లో పౌరమరణాలు పకొండు వేల వరకు మాత్రమే ఉంటాయని ఒక అంచనా. అంటే గాజాతో పోల్చుకుంటే ఉక్రెయిన్‌లో మరణాల శాతం చాలా తక్కువ. మానవ హక్కుల విషయంలో రష్యాను పదేపదే విమర్శిస్తున్న అమెరికా.. ఇదే ఇజ్రాయిల్ విషయంలో మాత్రం మౌనంగా ఉండడం అగ్రరాజ్యం ద్వంద్వ నీతికి నిదర్శనంగా నిలుస్తున్నది. అంటే మానవ హక్కులు అనేది రాజకీయ ప్రయోజనాలు సాధించేందుకు ఒక ఆయుధంలా మాత్రమే పనికొస్తున్నాయనేది స్పష్టమవుతున్నది. ఇప్పటికే బ్రెజిల్‌తో పాటు మరికొన్ని దేశాలు అమెరికా ద్వంద్వ వైఖరిని విమర్శించాయి. అగ్రరాజ్యం వహిస్తున్న ఈ వైఖరి అంతర్జాతీయ న్యాయవ్యవస్థ, నైతికతపై తీవ్ర సందేహాలను రేకెత్తిస్తున్నది. ఇది ప్రపంచశాంతి, స్థిరత్వానికి ఎప్పటికైనా ముప్పే. అంతర్జాతీయ చట్టాలు, మానవ హక్కుల పట్ల అందరికీ సమానమైన విధానం అవలంభించడం ద్వారా మాత్రమే అమెరికా అంతర్జాతీయంగా తన విశ్వసనీయతను నిరూపించుకోగలదు.

## సోనూసూద్ పుట్టినరోజు సందర్భంగా సామాజిక సేవ..!



-వృద్ధాశ్రమం ఏర్పాటుకు శ్రీకారం ...
-నెటిజెన్లు, సెలబ్రిటీల ప్రశంసల వర్షం ...


రీల్ లైఫ్‌లో విలన్‌గా నటించి అలరించిన సోనూసూద్ రియల్ లైఫ్‌లో మాత్రం ఎంతో మంది మన్ననలు పొందుతున్నారు. కోవిడ్ సమయంలో వేలాది మందికి ఆపన్నహస్తం అందించి రియల్ హీరోగా పేరు తెచ్చుకున్న సోనూసూద్, ఇప్పుడు మరో గొప్ప నిర్ణయం తీసుకున్నారు. జూలై 30న తన పుట్టినరోజు సందర్భంగా సామాజిక సేవలో మరో మైలురాయిగా నిలిచే వృద్ధాశ్రమం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. సోనూసూద్ ఏర్పాటు చేస్తున్న ఈ వృద్ధాశ్రమంలో 500 మంది నిరాశ్రయ వృద్ధులకు నూతన జీవితాన్ని అందించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది కేవలం తల దాచుకునే చోటు మాత్రమే కాదు వారికి అవసరమైన వైద్య సహాయం, పౌష్టికాహారం, ప్రేమతో కూడిన వాతావరణం అందించడమే మా లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. వృద్ధుల జీవితంలో గౌరవంతో కూడిన మూడో ఇన్నింగ్స్‌కి ఇది సహాయపడుతుందని తెలిపారు. కరోనా సమయంలో వలస కూలీలను స్వస్థలాలకు చేర్చడం, ప్రత్యేక బస్సుల ఏర్పాటు, ఆహార మరియు నివాస సౌకర్యాలు కల్పించడం వంటి సేవలతో సోనూసూద్ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు. అప్పటి నుంచి ప్రజల దృష్టిలో దేవుడిగా మారారు. ఆ తర్వాత కూడా విరామం లేకుండా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, రైతులకు సహాయం, వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం వంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు. తన స్వంత ట్రస్ట్ ద్వారా అనేక మందిని ఆదుకున్నారు. ఈ అంకితభావానికి గుర్తింపుగా, ఇటీవలే మిస్ వరల్డ్ 2025 ఫైనల్స్ వేడుకలో సోనూసూద్‌కు ప్రతిష్టాత్మక మానవతావాది అవార్డు కూడా లభించింది. ఇది ఆయన చేస్తున్న సేవలకు గౌరవ సూచకం. ఇప్పుడు 52వ వసంతంలోకి అడుగుపెట్టిన సోనూసూద్, తన పుట్టినరోజును మరో సామాజిక సేవా ప్రాజెక్టుతో ప్రారంభించడం గమనార్హం. నెటిజెన్లు, సెలబ్రిటీలు ఆయనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## మల్టీప్లెక్స్ థియేటర్ బిజినెస్‌లోకి రవితేజ..!




టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ మల్టీప్లెక్స్ థియేటర్ బిజినెస్‌లోకి ఎంటర్ అయ్యాడు. అగ్ర హీరోలు మహేష్‌బాబు, విజయ్ దేవరకొండ, అల్లు అర్జున్‌ల బాటలోనే రవితేజ కూడా మల్టీప్లెక్స్ బిజినెస్‌లోకి అడుగుపెట్టబోతున్నట్లు గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ మాస్ హీరో ఏషియన్ సంస్థతో కలిసి సినిమాస్ అనే మల్టీప్లెక్స్‌ను ప్రారంభించాడు. విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ సినిమాతో ఈ మల్టీప్లెక్స్‌ను ప్రారంభించగా.. హైదరాబాద్‌లోని వనస్థలిపురంలోని ప్రజలకు నేటినుంచి ఈ మల్టీప్లెక్స్ అందుబాటులోకి వచ్చింది. 6 స్క్రీన్లతో ఈ మల్టీప్లెక్స్ ప్రారంభించినట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి ఒక వీడియోను కూడా విడుదల చేశాడు రవితేజ.

## ఇకపై కంటిచూపుతోనే యూపీఐ పేమెంట్స్..!



పాస్‌వర్డ్.. ఇలాంటివేవి అవసరం లేకుండా కేవలం కళ్లతో పేమెంట్స్ చేస్తే ఎలా ఉంటుంది. ఇప్పటివరకూ సైన్స్ ఫిక్షన్ సినిమాల్లోనే చూసిన ఈ అద్భుతం ఇకపై ఆచరణలోకి రాబోతోంది. కేవలం బయోమెట్రిక్స్, ఫేస్ ఐడీ, ఐరిస్ ద్వారా డిజిటల్ చెల్లింపులు చేసే కొత్త ఫీచర్ ప్రవేశపెట్టేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సన్నాహాలు చేస్తోంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే డిజిటల్ చెల్లింపులు చేసే భారతీయుల సంఖ్య ఎక్కువ. యూపీఐ పేమెంట్స్ దేశ ఆర్థికవ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయి. త్వరలో మరో కొత్త ఫీచర్ ప్రవేశపెట్టబోతోంది యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ). ఈ ఫీచర్ అందుబాటులోకి వస్తే యూపీఐ చెల్లింపుల కోసం పిన్ నమోదు చేయవలసిన అవసరం ఉండదు. యూజర్లు వారి ఫేస్ %×ణ% లేదా వేలిముద్రలు, ఐరిస్ (కనుపాప)ను ఉపయోగించి చెల్లింపులు చేయగలరు. ఈ ఫీచర్ ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉంది. మరికొన్ని నెలల్లో దీన్ని ప్రారంభించాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా భావిస్తోంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యూపీఐ లావాదేవీల్లో పిన్‌కు బదులుగా బయోమెట్రిక్ వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. అంటే %ు=% కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాత మీరు మీ వేలిముద్ర లేదా ముఖ గుర్తింపును ఉపయోగించి చెల్లింపులు చేయగలుగుతారు. ఇప్పటివరకు, యూపీఐ చెల్లింపుల కోసం 4 లేదా 6 అంకెల పిన్‌ను నమోదు చేయాల్సి వచ్చేది. కానీ, చాలా మంది తమ పిన్ నంబర్ తరచూ మర్చిపోతారు లేదా పిన్ ఎవరికైనా తెలిస్తే మోసం చేసే అవకాశమూ ఉంది. అదీగాక వృద్ధులకు లేదా సాంకేతికత గురించి అంతగా తెలియని వారికి పిన్‌ను నమోదు చేయడం కష్టంగా అనిపిస్తుంది. ఈ సమస్యలన్నింటినీ అధిగమించడానికే బయోమెట్రిక్ ఫీచర్‌ను ప్రవేశపెడుతున్నారు. పిన్‌కు బదులు బయోమెట్రిక్ అంటే వేలిముద్ర, ఫేస్ ఐడీ ఉపయోగించడం చాలా సులభం. సురక్షితం కూడా. ఎందుకంటే ఒక వ్యక్తి వేలిముద్రలు, కంటిపాపలు ఎవరూ మ్యాచ్ చేయలేరు. మరో విషయం ఏంటంటే, బయోమెట్రిక్ ఫీచర్ వచ్చినప్పటికీ పిన్, ఫేస్ ఐడీ అందుబాటులో ఉంటాయి. యూజర్ తనకు నచ్చిన ఆప్షన్ ఎంపిక చేసుకోవచ్చు. డిజిటల్ టెక్నాలజీ గురించి అవగాహన లేని గ్రామీణులు, వృద్ధులకు కొత్త ఫీచర్ వాడటం తేలిక అవుతుంది. కాగా, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారిక తేదీని ప్రకటించలేదు. కానీ నివేదికల ప్రకారం, ఈ ఫీచర్ పరీక్ష దశలో ఉంది. త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రావచ్చు.

## అమెరికన్ కంపెనీ అరబిందో ఒప్పందం

## విలువ రూ 2185 కోట్లు




నగరానికి చెందిన ప్రముఖ ఔషధ కంపెనీ అరబిందో ఫార్మా మరో భారీ కొనుగోలు జరిపింది. అమెరికాకు చెందిన లానెట్ సెల్లర్ హోల్డ్‌కో నుంచి లానెట్ కంపెనీ ఎల్‌ఎల్‌సీని 25 కోట్ల డాలర్లకు (సుమారు రూ. 2,185 కోట్లు) చేజిక్కించుకుంది. అరబిందో ఫార్మా తన పూర్తి అనుబంధ విభాగమైన అరబిందో ఫార్మా యూఎసఏ ఇంక్ ద్వారా ఈ డీల్ కుదుర్చుకుంది. అమెరికాలో తయారీ సామర్థ్యంతోపాటు వ్యాపారాన్ని మరింత విస్తరించాలన్న లక్ష్యంలో భాగంగా ఈ కొనుగోలు జరిపినట్లు అరబిందో ఫార్మా వెల్లడించింది. అమెరికాలోని పెన్సిల్వేనియా రాష్ట్రంలో ట్రెవోస్ కేంద్రంగా ప్రారంభమైన లానెట్.. అత్యంత నాణ్యమైన, కాంప్లెక్స్ జనరిక్ ఔషధాల ఉత్పత్తిదారు. ముఖ్యంగా ఏడీహెచ్‌డీ చికిత్సలో ఉపయోగించే జనరిక్ లిక్విడ్‌ను తయారు చేస్తోందీ సంస్థ. ఇండియానాలో ఏటా 360 కోట్ల ట్యాబ్లెట్లను తయారు చేయగలిగే భారీ ప్లాంట్‌ను సైతం కలిగి ఉంది. ఈ డీల్ ద్వారా లానెట్‌కు చెందిన అత్యంత లాభదాయక ఔషధాల పోర్ట్‌ఫోలియోతోపాటు కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ఆర్గనైజేషన్(సీడీఎంఓ) వ్యాపారంలోకి అరబిందోకు ప్రవేశం లభించనుంది.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

# తెలంగాణలో భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాత...



కొత్తగూడెం, భూపాలపల్లి, ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని అంచనా వేసింది. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, కొత్తగూడెం, హన్మకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్, భువనగిరి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, కామారెడ్డి, ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని చెప్పింది.

## దేశానికి బాధ్యతాయుతమైన పౌరుడిగా ఉండండి

### శతాబ్ది ఉత్సవాల్లో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

మొదటి పేజీ తరువాత...



భారత్‌ను కేంద్రంగా సంఘ్ ఏర్పడిందని, భారత్ విశ్వగురువుగా మారడమే దాని ఉద్దేశ్యమని అన్నారు. సంఘ్ పనికి ప్రేరణ "భారత్ మాతా కీ జై" నుండి ఉద్భవించిందన్నారు. ప్రతి హిందువులో బాధ్యతాయుత భావాన్ని పెంపొందించడమే దీని లక్ష్యం అని భగవత్ చెప్పారు. ఈ సమావేశంలో సమాజంలోని వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.సంఘ్ ఉత్థాన ప్రక్రియ నెమ్మదిగా, దీర్ఘంగా, నిరంతరంగా ఉందని మోహన్ భగవత్ అన్నారు. సంఘ్ హిందూ అనే పదాన్ని ఉపయోగిస్తున్నప్పటికీ, దాని ప్రధాన అంశం 'వసుధైవ కుటుంబకం'. సంఘ్ గ్రామం, సమాజం, రాష్ట్రాన్ని తనదిగా భావిస్తుంది. స్వయంసేవకులు స్వయంగా సంఘ పనిని పూర్తిగా నిర్వహిస్తారని, ప్రతి కార్యకర్తలు కొత్త కార్యకర్తలను సృష్టిస్తారని ఆయన అన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. సంఘ్‌లో సేవకులకు ఏమీ లభించదని, వారి వద్ద ఉన్నదంతా పోతుందని ఆయన అన్నారు. స్వచ్ఛంద సేవకులు తమ పనిని ఆనందిస్తారు. కాబట్టి మనస్ఫూర్తిగా చేస్తారు. వారి పని ప్రపంచ సంక్షేమానికి అంకితం చేస్తారు అనేదీ వాస్తవం, అదే వారికి ప్రేరణనిస్తుంది. ఆర్ఎస్ఎస్ అంటే ఏమిటో తాను ఒకే వాక్యంలో వివరించానని అన్నారు. ఆర్ఎస్ఎస్ అనేది హిందూ రాష్ట్ర జీవిత లక్ష్యం అని ఆయన అన్నారు. 1925 విజయదశమి తర్వాత, డాక్టర్ సాహెబ్ సంఘ్‌ను ప్రారంభించేటప్పుడు ఇది మొత్తం హిందూ సమాజానికి చెందిన సంస్థ అని చెప్పారని ఆర్ఎస్ఎస్ చీఫ్ అన్నారు. ఆర్ఎస్ఎస్ మొత్తం హిందూ సమాజానికి సంబంధించిన సంస్థ అని భగవత్ అన్నారు. "హిందువుగా గుర్తించబడాలనుకునే ఎవరైనా దేశంలో బాధ్యతాయుతమైన పౌరుడిగా ఉండాలి. ఇది బాధ్యతాయుతమైన సమాజం. మనకు ఈ గుర్తింపు చాలా కాలం క్రితమే లభించింది" అని భగవత్ అన్నారు.సత్యం, ప్రేమ హిందూ మతం అని ఆయన అన్నారు. అవి భిన్నంగా కనిపిస్తాయి, కానీ అన్నీ ఒకటే. ప్రపంచం సాన్నిహిత్యం మీద నడుస్తుంది, ఒప్పందాలపై కాదన్నారు. మానవ సంబంధాలు ఒప్పందాలు, లావాదేవీలపై ఆధారపడి ఉండకూడదు, సాన్నిహిత్యం మీద ఆధారపడి ఉండాలన్నా మోహన్ భగవత్. లక్ష్యానికి అంకితభావంతో ఉండటం సంఘ్ పనికి ఆధారం అని సర్సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. వినియోగం తర్వాత పరుగెత్తడం ప్రపంచాన్ని విధ్వంసం అంచుకు తీసుకువస్తుంది, ఈ రోజుల్లో ప్రతిచోటా జరుగుతోంది ఇదే అని ఆయన గుర్తు చేశారు.మనకు అనుకూలమైన పరిస్థితులు ఉంటే, మనం సుఖంగా ఉండకూడదు, విశ్రాంతి తీసుకోకూడదు అని ఆయన అన్నారు. మనం ముందుకు సాగాలి. స్నేహం, ఉదాసీనత, ఆనందం, కరుణ ఆధారంగా మనం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాల తర్వాత కూడా, నేడు మూడవ ప్రపంచ యుద్ధం వంటి పరిస్థితిని మనం చూస్తున్నాము. అంతర్జాతీయ సంస్థలు శాశ్వత శాంతిని స్థాపించలేకపోయాయి. మత సమతుల్యత, భారతీయ దృక్పథం ద్వారా మాత్రమే పరిష్కారం సాధ్యమవుతుందని సర్సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు.గత 100 సంవత్సరాలలో సంఘ్ పరిస్థితి మారిపోయిందని భగవత్ అన్నారు. నేడు అనుకూలమైన వాతావరణం ఉంది. భారతదేశం-సంఘ్ విశ్వసనీయత ఎంతగా ఉందంటే సమాజం వారి మాట వింటుంది. నేడు, సమాజంలో కనిపించే చెడు కంటే 40 రెట్లు ఎక్కువ మంచి ఉంది. మీడియా కథనాల ఆధారంగా భారతదేశం మూల్యాంకనం అసంపూర్ణంగా ఉంది. ప్రపంచంలోని వివిధ దేశాలలో, వారు తమ సొంత ధోరణులు, స్వభావం ఆధారంగా తమ సొంత రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. విదేశాల నుండి కొంతమంది ఇటీవల నాగ్‌పూర్‌కు వచ్చారు. మనకు కూడా ఒక ఆర్ ఎస్ ఎస్ ఉండాలని వారు చెప్పారని సర్సంఘ్ుచాలక్ మోహన్‌హౌభగవత్ అన్నారు.


## అవకాడో తింటే ఈ సమస్యలన్నీ దూరం..



సూపర్‌ఫుడ్ అవకాడో పోషకాలతో నిండి ఉంటుంది. దీన్ని ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. అవకాడో.. ఈ పండు రెగ్యులర్ ఫ్రూట్స్ కంటే బోలెడన్నీ హెల్త్ బెనిఫిట్స్‌ని కలిగి ఉంటాయి. ఈ అవకాడోలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. అవకాడో మధ్య అమెరికాలో పుట్టింది.. దీనిని తరచుగా శాండ్‌విచ్‌లు, సలాడ్‌లు, స్మూతీల రూపంలో తీసుకుంటారు. బరువును నియంత్రించడంలో అవకాడో అద్భుతంగా పనిచేస్తుంది. ఇది ఎముక ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారికి మంచిది. ఇందులో విటమిన్ ఇ, ఫైబర్ ఉంటుంది. ఇది కడుపు నిండిన అనుభూతి కలిగిస్తుంది. అవకాడో తక్షణ శక్తి కూడా అందిస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కూడా అదుపులో ఉంచుతుంది. అంతేకాదు రక్తపోటును కూడా ఇది నివారిస్తుంది.అవకాడో ఒక ఫైబర్ ఆహారం. ఇది మన జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకుంటే, మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు దూరంగా ఉంటాయి. ఈ పండులో విటమిన్ కె, విటమిన్ బి6, విటమిన్ సి, విటమిన్ ఇ తగినంత పరిమాణంలో కనిపిస్తాయి. ఇది ఎముకలను బలపరుస్తుంది. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా ఉండటం వల్ల, ఇది మన కణాలను ఫ్రీ రాడికల్స్ హానికరమైన ప్రభావాల నుండి రక్షిస్తుంది. అవకాడోలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అదే సమయంలో, విటమిన్ సి ఉండటం రోగనిరోధక శక్తిని కూడా బలపరుస్తుంది. మెగ్నీషియం మంచి మూలం కాబట్టి, అవకాడో తీసుకోవడం నరాలు, కండరాలకు కూడా మంచిది. గర్భిణీ స్త్రీలు అవకాడో తీసుకోవడం ద్వారా తగినంత మొత్తంలో ఫోలేట్ పొందుతారు. ఇది శిశువు వెన్నుపాము, మెదడు అభివృద్ధికి అవసరం. ఇది మిమ్మల్ని అనేక వ్యాధుల నుండి దూరంగా ఉంచుతుంది. విటమిన్లు, ఖనిజాల మంచి వనరుగా ఉండటం వల్ల, ఇది శరీరానికి అనేక ముఖ్యమైన ప్రయోజనాలను అందిస్తుంది. అవకాడో మన రక్తంలో చక్కెరను సమతుల్యం చేస్తుంది. దీనికి చాలా తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. డయాబెటిక్ రోగులు తమ ఆహారంలో అవకాడోను తప్పనిసరిగా చేర్చుకోవాలి. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలలో ఆకస్మిక మార్పులను నివారిస్తాయి. అవకాడోలో విటమిన్ బి6 ఉండటం వల్ల, ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల మన జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. మన మానసిక స్థితి మెరుగుపడుతుంది. ఇది మెదడులో న్యూరోట్రాన్స్మిటర్లను ఉత్పత్తి చేయడం ద్వారా మెదడు కణాలను కూడా పోషిస్తుంది. అవకాడోలో పొటాషియం ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా అవసరం. అవకాడోలో అసంతృప్త కొవ్వు ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేస్తుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండెపోటు, రక్తపోటు సంబంధిత సమస్యలు తగ్గుతాయి. అవకాడోలో అధిక ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. దీనిని తీసుకోవడం వల్ల గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. ఫైబర్ తీసుకోవడం వల్ల ప్రేగులకు మేలు జరుగుతుంది. ఇది మన ప్రేగులను శుభ్రపరుస్తుంది. జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. అవకాడో ఒక ఫైబర్ ఫుడ్. ఇందులో తక్కువ మొత్తంలో కేలరీలు ఉంటాయి. ఫైబర్ ఉండటం వల్ల, దీనిని తిన్న తర్వాత ఎక్కువసేపు ఆకలిగా అనిపించదు. ఇది కొవ్వును కరిగించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి అవకాడో అనువైన పండు. దీనితో పాటు, విటమిన్ E ఇందులో ఉంటుంది. ఇది మన జుట్టును బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అవకాడో నూనె జుట్టుకు అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఇది మన చర్మానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది యాంటీ ఏజింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది.

## ఈ సమస్యలు ఉన్నవారు

# జామకాయ అసలు తినొద్దు..!



జామకాయ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన రోగనిరోధక శక్తిని పెంచడానికి, గుండె ఆరోగ్యాన్ని కాపాడటానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడతాయి. అయితే ఈ పండు ఎంత ఆరోగ్యకరమైనదైనా, కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని తినకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పేగు సమస్యలు ఉన్నవారు: జామకాయలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మంచిదే అయినప్పటికీ, పేగు సమస్యలు లేదా గ్యాస్, విరేచనాలు వంటి కడుపు సమస్యలతో బాధపడేవారికి ఇది మరింత ఇబ్బంది కలిగించవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం.. అధిక ఫైబర్ కంటెంట్ ఈ సమస్యలను పెంచే అవకాశం ఉంది. కాబట్టి పేగు సమస్యలు ఉన్నవారు జామకాయ తినకూడదు. కిడ్నీ సమస్యలు ఉన్నవారు: కిడ్నీ ఫౌండేషన్ ప్రకారం.. జామకాయలో అధికంగా ఉండే పొటాషియం మూత్రపిండాల సమస్యలను తీవ్రతరం చేయవచ్చు. అందువల్ల, మూత్రపిండాల వ్యాధులతో బాధపడేవారు జామకాయను ఎక్కువగా తినకుండా ఉండటం మంచిది. ఎలా తినాలి?: ఆరోగ్య నిపుణుల సలహా ప్రకారం.. రోజుకు ఒక పండిన జామకాయను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. జామకాయను ఓట్స్ లేదా పెరుగుతో కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మరింత మెరుగుపడుతుంది. ఒకవేళ మీరు జామకాయకు బదులుగా మరొక పండు తినాలని అనుకుంటే, బొప్పాయిని ఎంచుకోవచ్చు. ఇందులో కూడా ఫైబర్, విటమిన్ సి వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. జామకాయ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. గర్భిణీ స్త్రీలకు ఫోలిక్ యాసిడ్ శిశువు నాడీ వ్యవస్థ అభివృద్ధికి సహాయపడుతుంది. కానీ లాభాలతో పాటు కొన్ని నష్టాలు కూడా ఉంటాయి. మీకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, దీనిని తినే ముందు వైద్య నిపుణులను సంప్రదించడం చాలా ముఖ్యం.

# చిక్కుల్లో తేజు సినిమా?



రోడ్డు ప్రమాదం తర్వాత మెగా హీరో సాయిధరమ్ తేజ్ చేసిన తొలి చిత్రం విరూపాక్ష పెద్ద విజయం సాధించి అతడికి మంచి బ్రేకే ఇచ్చింది. కానీ తన కెరీర్ మాత్రం కొంచెం స్లో అయింది. సంపత్ నందితో అనుకున్న గాంజా శంకర్ ఏవో కారణాలతో ముందుకు కదల్లేదు. తర్వాత చాలా టైం తీసుకుని సంబరాల ఏటిగట్టు అనే సినిమాను మొదలుపెట్టాడు తేజు. ఇది అతడి కెరీర్లోనే అత్యధిక బడ్జెట్, భారీ సెటప్‌తో తెరకెక్కుతున్న సినిమా. ఈ సినిమా టీజర్ లాంచ్ చేసినపుడు దసరా రిలీజ్ అని ఘనంగా ప్రకటించారు. కట్ చేస్తే చెప్పిన రిలీజ్ డేట్‌కు నెల రోజులే సమయం ఉండగా.. టీం నుంచి ఎలాంటి అప్‌డేట్ లేదు. టీజర్ వచ్చాక షూట్ గురించి అసలు ఏ సమాచారం లేదు. చిత్రీకరణ ఏ దశలో ఉంది.. ఎప్పుడు పూర్తవుతుంది.. రిలీజ్ ఎప్పుడు అనే విషయాలేవీ వెల్లడించడం లేదు. మరి టీం ఎందుకిలా సైలెంట్‌గా ఉంది అన్నది అర్థం కాని విషయం. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ సినిమాకు బడ్జెట్ సమస్యలు తలెత్తాయట. అందుకే సినిమా అనుకున్నట్లుగా ముందుకు కదలడం లేదని తెలుస్తోంది. హనుమాన్ సినిమాతో భారీ విజయాన్నందుకున్న నిరంజన్ రెడ్డి సంబరాల ఏటి గట్టు చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కేపీ రోహిత్ అనే కొత్త దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. విరూపాక్ష వంద కోట్లకు పైగా వసూళ్లు రాబట్టడం.. హనుమాన్ సినిమాతో ఘనవిజయాన్నందుకున్న ఉత్సాహంతో వంద కోట్లకు పైగా బడ్జెట్ అనుకుని ఈ సినిమాను మొదలుపెట్టారు. ఐతే సినిమా మధ్య దశలో ఉండగానే అనుకున్నమొత్తం బడ్జెట్ ఖర్చయిపోయిందట. ఆల్రెడీ వంద కోట్లు ఖర్చు దాటిపోగా.. ఇంకా తీయాల్సిన సన్నివేశాలు చాలానే ఉన్నాయట. ఇంతలో కార్మికుల సమ్మె వచ్చింది. దీంతో షూట్ ఆగింది. ఇప్పుడు కార్మికుల జీతాలు కూడా పెరుగుతున్నాయి.

# జకోవిచ్ శుభారంభం



**–యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ...**

ప్రతిష్ఠాత్మకమైన యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో సెర్బియా యోధుడు, ఏడో సీడ్ నొవాక్ జకోవిచ్ శుభారంభం చేశాడు. అయితే 13వ సీడ్ డానియల్ మెద్వెదేవ్ (రష్యా) తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. మహిళల సింగిల్స్‌లో నాలుగో సీడ్ జెస్సికా పెగులా (అమెరికా), మాజీ నంబర్‌వన్ విక్టోరియా అజరెంకా (బెలారస్) రెండో రౌండ్‌కు చేరుకున్నారు. అంతేగాక 16వ సీడ్ బెలిండా బెన్సిక్ (స్విట్జర్లాండ్), ఏడో సీడ్ జస్మయిన్ పౌలిని (ఇటలీ) తదితరులు కూడా తొలి రౌండ్‌లో విజయం సాధించి ముందంజ వేశారు. పెగులా మొదటి రౌండ్‌లో 60, 64తో మేయర్ షెరిఫ్ (ఈజిప్ట్)ను ఓడించింది. తొలి సెట్‌లో పెగులా చెలరేగి ఆడింది. ప్రత్యర్థికి ఒక్క గేమ్ కూడా గెలిచి అవకాశం ఇవ్వకుండా సెట్‌ను దక్కించుకుంది. రెండో సెట్‌లో ప్రత్యర్థి నుంచి కాస్త ప్రతిఘటన ఎదురైనా చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకుంటూ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. వెటరన్ క్రీడాకారిణి అజరెంకా తొలి రౌండ్‌లో చెమటోడ్చి నెగ్గింది. అమెరికా క్రీడాకారిణి హీనా ఇనొయితో జరిగిన పోరులో అజరెంకా 76, 64తో విజయం సాధించింది. హీనా అసాధారణ ఆటతో అజరెంకాను ముప్పుతిప్పలు పెట్టింది. ఇక పౌలిని తొలి రౌండ్‌లో 62, 76తో ఆస్ట్రేలియాకు చెందిన డెస్టాని ఐవాను ఓడించింది. తొలి సెట్‌లో పౌలినికి ఎలాంటి ప్రతిఘటన ఎదురు కాలేదు. కానీ రెండో సెట్‌లో డెస్టాని అద్భుత పోరాట పటిమను కనబరిచింది. కానీ టైబ్రేకర్ వరకు వెళ్లిన సెట్‌లో పౌలిని విజయం సాధించి రెండో రౌండ్‌కు చేరుకుంది. బెన్సిక్ 63, 63తో చైనాకు చెందిన జాంగ్‌పై విజయం సాధించింది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన బెన్సిక్ వరుసగా రెండు సెట్లు గెలిచి ముందంజ వేసింది. అన్నా బిన్‌కొవా తొలి రౌండ్‌లో 63, 61తో యులియా (ఉక్రెయిన్)ను ఓడించి రెండో రౌండ్‌కు చేరుకుంది. పురుషుల సింగిల్స్‌లో మాజీ ఛాంపియన్ నొవాక్ జకోవిచ్ రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు. అమెరికా ఆటగాడు లర్నర్ టీన్‌తో జరిగిన పోరులో నొవాక్ 61, 76, 62తో జయకేతనం ఎగుర వేశాడు. ఆరంభం నుంచే నొవాక్ దూకుడుగా ఆడాడు. ఎలాంటి ప్రతిఘటన లేకుండానే తొలి సెట్‌ను దక్కించుకున్నాడు. కానీ రెండో సెట్‌లో నొవాక్‌కు ప్రత్యర్థి నుంచి పోటీ ఎదురైంది. అయితే టైబ్రేకర్‌లో జకోవిచ్ సెట్‌ను సొంత ంచేసుకున్నాడు. మూడో సెట్‌లో నొవాక్‌కు ఎదురే లేకుండా పోయింది. చివరి వరకు దూకుడుగా ఆడిన నొవాక్ అలవోక విజయంతో ముందంజ వేశాడు.

# చూస్తున్నంత సేపూ నవ్వుతూనే ఉంటారు



'సుందరకాండ'లో నా క్యారెక్టర్‌కి కొన్ని లిమిటేషన్స్ ఉంటాయి. వయసు 30 దాటినా కూడా తనకి కావలసిన క్వాలిటీస్ ఉన్న అమ్మాయి కోసం వెతకడం అనేది చాలా ఇంట్రెస్టింగ్. నాది కాంప్లికేటెడ్ క్యారెక్టర్. ఆ కాంప్లికేషన్ నుంచే ఫన్ క్రియేట్ అవుతుంది' అని హీరో నారా రోహిత్ చెప్పారు. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించిన చిత్రం 'సుందరకాండ'. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మించారు. వృతి వాఘాని, శ్రీ దేవి విజరు కుమార్ హీరోయిన్లు. ఈ సినిమా ఈనెల 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో నారా రోహిత్ మీడియాతో ముచ్చటించారు. డైరెక్టర్ వెంకటేష్ ఈ ఐడియా చెప్పినప్పుడు కంగారు పడ్డాను. ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో అనిపించింది. అయితే 'బ్రో డాడీ' సినిమా ఒక విండో ఓపెన్ చేసింది. ఆక్వాడ్‌గా ఉండే పాయింట్‌ను అందంగా డీల్ చేసిన సినిమా అది. ఆ స్టైల్‌లో చేస్తే వర్కవుట్ అవుతుందనిపించింది. వెంకటేష్ 30 సీన్స్ రాసుకుని వచ్చాడు. అవి నాకు చాలా నచ్చాయి. ఈ సినిమా చూస్తున్నంత సేపు ఆడియన్స్ ఫేస్‌లో ఒక స్మైల్ ఉంటుంది. లైటర్ వీన్‌లో చాలా లైవ్లీగా, మంచి ఫన్‌తో ఈ సినిమా ఉంటుంది. ఇటీవల కొన్ని సీరియస్ పాత్రలు చేశాను. ఇప్పుడు మళ్లీ నవ్వించే క్యారెక్టర్ చేసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ జనరేషన్‌కి ఇది చాలా కొత్త కథ. క్యారెక్టర్‌లో కొత్త ఎగ్జిట్ ఉంది. ఈ క్యారెక్టర్‌ని చాలా ఎంజాయ్ చేశాను. ఇదొక క్లీన్ ఫిలిం. సీన్స్ ట్రీట్‌మెంట్ చాలా ఫ్రెష్‌గా ఉంటుంది. అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా. ఈ ప్రేమ కథలో ఉన్న కాన్ఫ్లిక్ట్ ఇప్పుడే చెప్పలేను. ఇందులో హీరోకి కావలసిన ఫైవ్ క్వాలిటీస్ అనేవి చాలా పెక్యులర్. అవి మీరు స్క్రీన్ మీద చూడాలి. డైరెక్టర్ వెంకటేష్ ఏ కథ అయితే అనుకున్నాడో, ఆ కథని అద్భుతంగా స్క్రీన్ మీద చూపించాడు. చాలా యూనిక్ కథని రాసుకున్నాడు. తనతో నేను మరో సినిమా చేయబోతున్నాను.

# అందమైన స్క్రీన్‌ప్లేతో 'కన్యాకుమారి'



నటి మధు శాలిని ప్రెజెంటర్‌గా రూరల్ లవ్‌స్టోరీతో రూపొందిన చిత్రం 'కన్యా కుమారి'. రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొం దించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఈనెల 27న వినాయక చవితి సందర్భంగా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ, 'డైరెక్టర్ సృజన్ ఈ సినిమా చూడమని చాలా రోజులుగా అడిగారు. తర్వాత మధు శాలిని ఈ సినిమా గురించి చెప్పారు. కచ్చితంగా ఇలాంటి ఒక మంచి టీంకి సపోర్ట్ చేయాలని అనిపించింది. ఈ సినిమా చూశాను. మంచి స్క్రీన్ ప్లేతో లైటర్ వీన్ ట్రీట్మెంట్‌తో డైరెక్టర్ చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశారు. పంట పొలాలతో ఒక ప్రేమ కథని ముడి పెడుతూ చెప్పడం అనేది నాకు చాలా నచ్చింది. సినిమా స్క్రీన్ ప్లే చాలా బ్యూటీఫుల్‌గా ఉంటుంది. గీత్ సైని, శ్రీచరణ్ చాలా క్యూట్‌గా కనిపించారు. ఈ సినిమాని సపోర్ట్ చేయడానికి థియేటర్లో రిలీజ్ చేస్తానని చెప్పడానికి మెయిన్ రీజన్ ఈ సినిమా నాకు చాలా నచ్చింది. గత నాలుగు రోజులుగా ఈ సినిమాని చూసి నాకు చాలా మంది ఫిలిం మేకర్స్ బాగుందని చెప్తున్నారు' అని అన్నారు. 'ఈ సినిమా మొదలైనప్పుడే బన్నీ వాసుకి చూపిస్తే బాగుంటుందని అనుకున్నాను. కచ్చితంగా కథలోని కొత్తదనానికి ఆయన ప్రోత్సహిస్తారు అని నమ్మకం ఉండింది. ఆయనకు ఈ సినిమా నచ్చి, రిలీజ్ చేయడం మా మొదటి సక్సెస్‌గా భావిస్తున్నాం' అని డైరెక్టర్ సృజన్ చెప్పారు. మూవీ ప్రజెంటర్ మధుశాలిని మాట్లాడుతూ, 'ఈ సినిమా మీద నాకు చాలా నమ్మకం ఉంది.

# ఆసియా కప్‌లో టీమ్‌ఇండియానే ఫేవరెట్



ఆసియా కప్‌లో టీమ్‌ఇండియానే ఫేవరెట్ అని శ్రీలంక మాజీ క్రికెటర్ ఫర్వేజ్ మహరూఫ్ అంటున్నాడు. అదే సమయంలో టీ20ల్లో ఏమైనా జరగొచ్చని, శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు కూడా గెలిచే అవకాశం ఉందని అతడు చెబుతున్నాడు. ఇప్పటివరకు శ్రీలంక మొత్తం ఆరుసార్లు ఆసియా కప్‌ను సొంతం చేసుకుంది. అలాగే బంగ్లాదేశ్ 2012, 2016, 2018లో ఫైనల్స్‌కు చేరుకుంది. కానీ విజేతగా నిలవలేకపోయింది. 'టీమ్‌ఇండియానే ఆసియాకప్ టైటిల్ ఫేవరెట్. కానీ.. శ్రీలంక, బంగ్లాదేశ్‌లు అందరినీ విస్మయానికి గురిచేస్తూ గెలిచే అవకాశమూ ఉంది. టీమ్‌ఇండియా స్క్వాడ్ బలంగా ఉంది. కానీ ఇది టీ20 క్రికెట్. ఇక్కడ ఏదైనా జరగొచ్చు. ఎవరైనా ఛాంపియన్లుగా అవతరించొచ్చు' అని మహరూఫ్ ఓ ఇంటర్వ్యూలో అన్నాడు. అలాగే భారతజట్టు బలాల గురించి కూడా అతడు విశ్లేషించాడు. 'అన్ని ఫార్మాట్లలోనూ భారత్‌కు చాలామంది ఆటగాళ్లు ఉన్నారు. రోహిత్ శర్మ టీ20ల నుంచి రిటైర్ అయ్యాడు. అతడి స్థానాన్ని భర్తీ చేయడానికి చాలామంది క్రికెటర్లు ఉన్నారు. ముఖ్యంగా ఐపీఎల్ వల్ల టీమ్‌ఇండియాకు ఎంతో మేలు జరుగుతోంది' అని మహరూఫ్ అన్నాడు. యశస్వి జైస్వాల్ గురించి కూడా మహరూఫ్ మాట్లాడాడు. 'యశస్వి జైస్వాల్ బ్యాటింగ్‌ను నేను ఆస్వాదిస్తా. అతడో యువ క్రికెటర్. జైస్వాల్ ఎప్పుడైతే పెద్ద స్కోర్లు చేస్తాడో.. అప్పుడు కచ్చితంగా టీమ్ ఇండియా విజయం సాధిస్తుంది. కానీ దురదృష్టవశాత్తూ అతడు ప్రస్తుతం టీమ్‌ఇండియా స్క్వాడ్‌లో లేడు. అయినా జైస్వాల్ త్వరలోనే టీ20 జట్టులోనూ తన స్థానాన్ని సంపాదించుకుంటాడు' అని ఫర్వేజ్ మహరూఫ్ అన్నాడు. అలాగే జస్‌ప్రీత్ బుమ్రా గాయాల గురించి కూడా అతడు వివరించాడు. 'బుమ్రా బౌలింగ్ యాక్షన్ యూనిక్. అతడు గతానికి ఇప్పటికీ ఎంతో మెరుగయ్యాడు. బంతిని ఇన్‌స్వింగ్, అవుట్ స్వింగ్ కూడా చేయగలుగుతున్నాడు. ఇప్పుడు ఉన్న బౌలర్లలో ఎవరు అత్యంత కఠినమైన బౌలర్ అని బ్యాటర్లను అడిగితే.. వారితో 90 శాతం మంది బుమ్రానే అని చెబుతారు. అయితే దురదృష్టవశాత్తూ అతడు తరచూ గాయాలపాలవుతున్నాడు. అతడి వర్క్‌లోడ్‌ను బీసీసీఐ దృష్టిలోపెట్టుకొని జాగ్రత్తగా కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఫాస్ట్ బౌలర్లు బంతిని సంధించిన ప్రతిసారీ తమ శరీర బరువుకు మూడురెట్ల భారాన్ని వారి వెన్ను, మోకాళ్లు, మడమల మీద మోపినట్లవుతుంది. అందుకే ఎక్కువగా గాయాలపాలయ్యే అవకాశం ఉంటుంది' అని మహరూఫ్ వివరించాడు. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. మొదటి మ్యాచ్ అఫ్గానిస్థాన్, హాంకాంగ్‌ల మధ్య జరగనుంది. సెప్టెంబర్ 10న టీమ్‌ఇండియా, యూఏఈ తలపడనున్నాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com